జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ | శనివారం 3 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 03 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## నీరు కాదు విషాన్ని పంచారు

- ఇండోర్‌లో మరణాలపై రాహుల్ ఆందోళన
- రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్టించుకోకుండా కుంభకర్ణుడిలా నిద్రపోతోంది
- కలుషిత నీరు తాగడం వల్ల చాలా మంది ఇళ్లలో విషాదం నెలకొంది
- పేదలు నిస్సహాయ స్థితిలో ఉన్నారు



## ఇక సమయం వచ్చింది

- భారత్ మద్దతు కోరిన బలూచ్ ప్రతినిధి
- విదేశాంగ మంత్రి జైశంకర్‌కు బలూచ్ నేత మీర్ యార్ బలూచ్ బహిరంగ లేఖ
- బలూచిస్థాన్‌లో కొద్ది నెలల్లో చైనా సైన్యాన్ని మోహరిస్తారని హెచ్చరిక
- పాకిస్థాన్ అణచివేతకు వ్యతిరేకంగా భారత్ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి
- 79 ఏళ్లుగా పాక్ అకృత్యాలకు పాల్పడుతోందని లేఖలో ఆరోపణ
- ఈ లేఖపై భారత్, పాకిస్థాన్, చైనాల నుంచి ఇంకా అధికారిక స్పందన

### భూ వివాదాల పరిష్కారమే

# ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

- గత వైసీపీ ప్రభుత్వంలో నాటి సీఎం ఫొటోలతో భూమి హక్కు పత్రాల పంపిణీ చేశారు
- నాటి ప్రభుత్వ చర్యలపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు
- తాము అధికారంలోకి రాగానే రీ సర్వే చేసి తప్పులను సరిదిద్ది కొత్త పాసుపుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చాం
- రాజముద్రతో అన్నదాతలకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ నూతన సంవత్సర కానుక
- రీ సర్వే పూర్తైన గ్రామాల పరిధిలో 22 లక్షల కొత్త పాసుపుస్తకాల పంపిణీని ప్రారంభించాం
- జనవరి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నాం



**అమరావతి**

రాజముద్రతో అన్నదాతలకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ నూతన సంవత్సర కానుక అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీవ్యాప్తంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపణీపై ముఖ్యమంత్రి శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రికి రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా మత్రులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటా.. పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఒకరోజు పాల్గొంటానని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో నాటి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫొటోలతో భూమి హక్కు పత్రాలను పంపిణీ చేశారని ధ్వజమెత్తారు. నాటి ప్రభుత్వ చర్యలపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. తాము అధికారంలోకి రాగానే రీ సర్వే చేసి తప్పులను సరిదిద్ది కొత్త పాసుపుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చామని ప్రస్తావించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగానే రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. రీ సర్వే పూర్తైన గ్రామాల పరిధిలో 22 లక్షల కొత్త పాసుపుస్తకాల పంపిణీని ప్రారంభించామని పేర్కొన్నారు. జనవరి 2వ తేదీ నుంచి - మిగతా3లో



### జగన్ హయాంలో అమరావతిని

## పట్టించుకోలేదు


- రాజధాని పనులు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని స్పష్టం
- రూ.48 వేల కోట్లకు 2019లో టెండర్లు పిలిచాం
- రూ.9 వేల కోట్ల విలువైన పనులు జరిగాయని వెల్లడి
- గత ప్రభుత్వం రూ.3000కోట్ల చెల్లింపులను పెండింగ్‌లో పెట్టింది

**అమరావతి**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో అమరావతిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ఇవాళ(శుక్రవారం) నేలపాడులో మంత్రి నారాయణ పర్యటించారు. రాజధాని 29 గ్రామాల్లో మౌలిక సదుపాయలను రూపకల్పన చేయనుంది సీఆర్డీఏ. ఈ క్రమంలో నేలపాడు, మల్కాపురం గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేశారు. నేలపాడు గ్రామంలో మౌలిక -మిగతా3లో

## వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌పై జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు

- తనకు వారాంతపు సెలవులు ఉండవన్న జైశంకర్
- సంగీతం, పుస్తకాలు తనకు ప్రశాంతతను ఇస్తాయని వ్యాఖ్య
- డిటాక్స్ కావాల్సిన అవసరం తనకు లేదన్న జైశంకర్



## కొండగట్టు క్షేత్రానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్



**అమరావతి**

తెలంగాణ రాష్ట్రంలోని కొండ గట్టు ఆంజనేయ స్వామి క్షేత్రానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెళ్లనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు సహకారం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో తెలంగాణలోని కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) నిధులు మంజూరు చేసింది. టీటీడీ నుంచి రూ.35.19 కోట్ల నిధులతో సత్రం, దీక్షా విరమణ మండపం నిర్మాణాలు చేయనున్నారు. రేపు పవన్ కల్యాణ్ కొండగట్టుకు వెళ్లి.. ఈ నిర్మాణాల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. శనివారం - మిగతా3లో



## ఆర్థిక సంక్షోభం... ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చిన డొనాల్డ్ ట్రంప్

- ఇరాన్‌లో నిరసనకారుల పట్ల భద్రతా దళాలు వ్యవహరిస్తున్న తీరుపై ట్రంప్ ఆగ్రహం
- శాంతియుతంగా నిరసన చేపడుతున్న వారిపై కాల్పులు జరపవద్దన్న ట్రంప్
- వారిని లక్ష్యంగా చేసుకుంటే అమెరికా చూస్తూ ఊరుకోదని హెచ్చరిక
- ట్రంప్ జోక్యంపై తీవ్రంగా స్పందించిన ఇరాన్ సుప్రీం లీడర్ సీనియర్ సలహాదారు

### దేశంలో పెట్టుబడుల ఆకర్షణలో

# ఏపీకి అగ్రస్థానం

- ఏపీ నెంబర్ వన్ అంటూ 'ఫోర్బ్స్' కథనం...
- మంత్రి నారా లోకేశ్ స్పందన
- 'ఫోర్బ్స్ ఇండియా' నివేదికపై స్పందించిన మంత్రి నారా లోకేశ్
- ఇదే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అంటూ ట్వీట్
- ఫీ26లో 25.3 శాతం వాటాతో మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్
- తర్వాతి స్థానాల్లో ఒడిశా, మహారాష్ట్ర ఉన్నాయని తెలిపిన ఫోర్బ్స్



**అమరావతి**

ప్రతిష్ఠాత్మక బిజినెస్ మ్యాగజైన్ 'ఫోర్బ్స్ ఇండియా' ప్రచురించిన ఓ కథనంపై ఏపీ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆంధ్రప్రదేశ్ కేవలం పోటీ పడటం లేదని, అందరినీ అధిగమించి ముందుకు దూసుకెళుతోందని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచిందని 'ఫోర్బ్స్ ఇండియా' తన నివేదికలో వెల్లడించింది. ఈ మేరకు బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికను ఉటంకిస్తూ ఓ కథనం వెలువరించింది.

**ఆ కథనం ప్రకారం...**

పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే సరికొత్త చరిత్ర సృష్టించింది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా వచ్చిన ప్రతిపాదిత పెట్టుబడులలో ఏకంగా 25.3% వాటాను కైవసం చేసుకుని అగ్రగామిగా నిలిచింది. ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా విడుదల చేసిన తాజా నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేసింది. పెట్టుబడుల స్వీకరణలో ఒడిశా (13.1%), మహారాష్ట్ర (12.8%) వంటి పారిశ్రామిక రాష్ట్రాలను వెనక్కి నెట్టి ఏపీ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. భారతదేశ పారిశ్రామిక, పెట్టుబడుల గమనంలో కీలక మార్పు చోటుచేసుకుంటోందని, వృద్ధి ఇప్పుడు తూర్పు, దక్షిణ రాష్ట్రాల వైపు మళ్లుతోందని ఈ నివేదిక సూచిస్తోంది. నివేదిక ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా మొత్తం రూ.26.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు ప్రతిపాదనకు వచ్చాయి. - మిగతా3లో

## ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ



- ఏపీ, తెలంగాణ మధ్య నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్రం కమిటీ
- సీడబ్ల్యూసీ ఛైర్మన్ నేతృత్వంలో పనిచేయనున్న నిపుణుల బృందం
- గతేడాది జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో దీనిపై నిర్ణయం
- కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 గడువును పొడిగించిన కేంద్రం
- పెండింగ్ ప్రాజెక్టులు, నీటి పంపిణీపై కమిటీ సమగ్ర అధ్యయనం

# ఏపీలో కొత్తగా నాలుగు విద్యుత్ ప్లాంట్లు



**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘన వ్యర్థాల సమస్యకు చెక్ పెట్టేస్తోంది! రాష్ట్రంలో కొత్తగా నాలుగు చోట్ల చెత్త నుంచి కరెంటు ఉత్పత్తి చేసే ప్లాంట్లు రానున్నాయి. విశాఖ, గుంటూరు తర్వాత ఇప్పుడు నెల్లూరు, కాకినాడ, కడప, కర్నూలు జిల్లాల్లో ఈ ప్లాంట్లు కొలువుదీరనున్నాయి. దీనితో పర్యావరణానికి మేలుతో పాటు, విద్యుత్ అవసరాలు తీరనున్నాయి. ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటున్నాయిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘన వ్యర్థాల సమస్యను పరిష్కరించడానికి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్తగా చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసేలా నాలుగు ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తును డిస్కంలకు సరఫరా చేయడానికి ఒప్పందం చేసుకున్నారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రి నారాయణ, ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై డిస్కంల అధికారులు, ప్లాంట్ల నిర్వాహకులు సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం కొత్తగా ఏర్పాటుచేస్తున్న నాలుగు ఘన వ్యర్థాల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల నుంచి వచ్చే కరెంటును డిస్కంలు కొనుగోలు చేస్తాయి. దీనివల్ల రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణతో పాటు విద్యుత్ ఉత్పత్తి కూడా పెరుగుతుంది.ప్రస్తుతం విశాఖపట్నం, గుంటూరులలో ఇప్పటికే ఇలాంటి ప్లాంట్లు పనిచేస్తున్నాయి. ఇప్పుడు నెల్లూరు, కాకినాడ, కడప, కర్నూలు జిల్లాల్లో కొత్త ప్లాంట్లు రానున్నాయి. ఈ ప్లాంట్లు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తున్నారు. ఈ కొత్త ప్లాంట్లు పూర్తయితే, రాష్ట్రంలో రోజుకు 7వేల టన్నుల ఘన వ్యర్థాలను విద్యుత్తుగా మార్చవచ్చు. ఇది పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, విద్యుత్ అవసరాలను తీర్చడంలో కూడా సహాయపడుతుంది. వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయడం అనేది ఒక ఆధునిక పద్ధతి. దీనివల్ల చెత్తను పారవేయడం సులభం అవుతుంది. అలాగే, కరెంటు కూడా ఉత్పత్తి అవుతుంది. ఈ ప్రక్రియలో, వ్యర్థాలను కాల్చి లేదా ఇతర పద్ధతుల ద్వారా వేడి చేసి, ఆ వేడితో టర్బైన్లను తిప్పి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. 'వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు, రాష్ట్రానికి అదనపు ఆదాయాన్ని కూడా సమకూర్చవచ్చు' అన్నారు మంత్రి నారాయణఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తయ్యేలా చూస్తాం.. డిస్కంలు, ప్లాంట్ల నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలి' అన్నారు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు కానున్న నాలుగు కొత్త ప్లాంట్లకు అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం కేటాయిస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. ప్రైవేట్ సంస్థలు ఒక్కో ప్లాంట్ ఏర్పాటుకు రూ.350 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకు పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తును డిస్కంలకు సరఫరా చేయడానికి ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. అలాగే పట్టణ, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల నుంచి వచ్చే 7,500 టన్నుల వ్యర్థాలలో 7,000 టన్నులు ఈ ప్లాంట్లకు వెళ్తాయన్నారు. మిగిలిన 500 టన్నుల వ్యర్థాల నిర్వహణకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు. ఈ ప్లాంట్ల నిర్మాణం వచ్చే రెండేళ్లలో పూర్తవుతుందని.. మార్కెట్ వ్యర్థాల నిర్వహణకు ఏడు ప్లాంట్లు, విశాఖ, విజయవాడ, తిరుపతిలో మూడు ఈ-వేస్ట్ ప్లాంట్లు, మరో మూడుచోట్ల చికెన్ వేస్ట్ ప్లాంట్ల ఏర్పాటుకు టెండర్లు పిలుస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు.ఈ కొత్త విద్యుత్ ప్లాంట్లు వ్యర్థాల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేస్తాయి. దీనివల్ల పర్యావరణానికి మేలు జరుగుతుంది. ప్రైవేట్ సంస్థలు పెట్టుబడులు పెట్టడం వల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గుతుంది. ఈ ప్లాంట్లు పూర్తయితే రాష్ట్రంలో విద్యుత్ కొరత తీరడంతో పాటు, వ్యర్థాల నిర్వహణ సమస్య కూడా పరిష్కారం అవుతుంది. ఈ-వేస్ట్ ప్లాంట్లు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సురక్షితంగా పారవేయడానికి ఉపయోగపడతాయి. చికెన్ వేస్ట్ ప్లాంట్లు మాంసం వ్యర్థాలను ఉపయోగించుకుంటాయి. ఈ విధంగా, రాష్ట్రం వ్యర్థాల నిర్వహణలో ఒక ముందడుగు వేస్తోంది.

# వైసీపీకి మరో తలనొప్పి



**ఏలూరు :** వైఎస్ఆర్‌సీపీకి దేవుడే దిక్కయ్యాడు. అది కూడా హిందూ దేవుళ్లే దిక్కయ్యారు. ఎందుకంటే రాజకీయాలు చేయడానికి. ఎక్కడ ఏ చిన్న అంశం జరిగినా పెద్దవివాదం చేసేందుకు వచ్చేస్తున్నారు. ఆ వివాదంతో హిందువుల్ని తమ వైపు తిప్పుకోవాలని అనుకుంటున్నారేమో కానీ.. వారు దేవుడితో చేస్తున్న రాజకీయమే హైలెట్ అవుతోంది. ఓ క్రిస్టియన్ నేతృత్వంలో ఉన్న పార్టీ హిందువుల్ని.. హిందూ దేవుళ్లను చులకన చేయాలని చూస్తోందన్న ఆరోపణలకు కారణం అవుతోంది. కానీ వైసీపీ నేతలు మాత్రం ఈ విషయాన్ని గుర్తించలేక తమ గుడ్డెద్దు చేలో పడిన తరహా రాజకీయాలు తాము చేసుకుటూ పోతున్నారు.మనుషుల్లో రకరకాల మనస్థత్వాలు ఉన్న వారు ఉంటారు. కోపంతో..కసితో..కక్షతో తాము ఏం చేస్తున్నామో తెలియని స్థితిలో నేరాలు చేసేవారు ఉంటారు. అలాంటి వాడొకడు..ద్రాక్షామంలో శివలింగాన్ని ధ్వంసం చేశాడు. ఓ పూజారిపై కోపంతో .. ఆ శివలింగాన్నిఆ పూజారి రోజూ పూజలు చేస్తాడన్న కారణంతో ఆ శివలింగాన్ని ధ్వంసం చేశాడు. అతను కూడా శివభక్తుడే .కానీ ద్వేషంతో అతని కళ్లు మూసుకుపోయి ఘోరం చేశాడు. దానికి అతను శిక్ష అనుభవిస్తాడు. కానీ ఈ ఘటనతో రాజకీయం చేయాలనుకున్న వైసీపీ .. అంత కంటే పెద్ద తప్పిదం చేసింది. దేవుడికి జరగాల్సిన కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నం చేసింది. దీన్ని రాజకీయం చేయాలనుకుంది.హిందూ దేవుళ్ల విషయంలో వైసీపీ ఎలాంటి జోక్యం చేసుకున్నా అది ఆ పార్టీకి పెను సమస్యగా మారుతుంది. ఆపార్టీ బ్యాక్ గ్రౌండ్ అలాంటిది. ఆ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో టీటీడీని ఎంత భ్రష్టుపట్టించారో మరో ఇరవై ఏళ్ల వరకూ హిందువులు మర్చిపోయారు. ఉద్ధృతంగా సాగిన మత మార్పిళ్లకు జగన్ ప్రభుత్వం ఎలా సహకరించిందో కూడా మర్చిపోరు. వైసీపీ నేతల్లో చాలా మంది హిందువులు ఉంటారు. దేవుడిపై అమితమైన భక్తిని చూపిస్తూ ఉంటారు. కానీ వారే దేవుడిని దోపిడీ చేశారు. హిందూత్వాన్ని కించపరిచారు. ఇలాంటివన్నీ ప్రజల ముందు ఉన్నాయి. వైసీపీ నేతలు ఇప్పుడు తాము హిందూత్వాన్ని కాపాడుతామని.. కూటమి ప్రభుత్వంలో ఏదో జరిగిపోతుదని వస్తే ప్రజలు నమ్మరు. ఏమైనా చేసినా అది వైసీపీ నేతలే చేసి ఉంటారని అనుమానిస్తారు. వారి ఇమేజ్ అలాంటిది.వైసీపీ నేతలు దేవుడ్ని నమ్ముకోవాలి. ఏ దేవుడ్ని నమ్ముతారో ఆ దేవుడిక్ ప్రార్థనలు చేయాలి. పూజలు చేయాలి. కానీ రాజకీయం చేయకూడదు. వివాదాలు సృష్టించి రాజకీయం చేస్తే మొదటికే మోసం వస్తుంది. ఇప్పటికే వారు దేవుడికి చేసిన అన్యాయం అంతా ఇంతా కాదు. కర్మప్రకారం శిక్షలు అనుభవించాల్సిందే. ఆ శిక్షలు అనుభవిస్తున్నారు కూడా. అందుకే.. ఇప్పటికైనా తెలుసుకుని వైసీపీ నేతలు.. దేవుడిపై కుట్రలు చేయడం.. సంబంధం లేని అంశాలతో హిందూత్వాన్ని కించపరిచేలా చేయడం మానుకుంటే.. దేవుడి ఆగ్రహానికి గురి కాకుండా ఉంటారన్న సలహాలు సొంత పార్టీ నుంచే వస్తున్నాయి

# అడ్డంగా బుక్కైన ఎమ్మెల్యే

**తిరుపతి :** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి రాజకీయాల్లో కలకలం రేపిన జనసేన కార్యకర్త శ్రీనివాసులు అలియాస్ రాయుడు హత్య కేసు కీలక మలుపు తిరిగింది. ఏడాది కాలంగా మిస్టరీగా, రాజకీయ ఆరోపణల నడుమ సాగుతున్న ఈ కేసు విచారణలో చెన్నై పోలీసులు దూకుడు పెంచారు. ఈ హత్యతో సంబంధం ఉందన్న అనుమానాలు, మృతుడి వీడియో వాంగ్మూలం ఆధారంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డిని విచారించేందుకు చెన్నై పోలీసులు సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇదే జరిగితే జిల్లా రాజకీయాల్లో పెను సంచలనం ఖాయంగా కనిపిస్తోంది.ఈ కేసులో ప్రాథమికంగా జనసేన మాజీ ఇన్‌ఛార్జి కోట వినుత, ఆమె భర్త కోట చంద్రబాబులను నిందితులుగా భావించినప్పటికీ, మృతుడు రాయుడు చనిపోవడానికి ముందు చిత్రీకరించిన ఒక వీడియో ఇప్పుడు విచారణను మరో మలుపు తిప్పింది. సుమారు 19.42 నిమిషాల నిడివి ఉన్న ఈ వీడియోలో రాయుడు సంచలన విషయాలను వెల్లడించారు. తనను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రలోభపెట్టారని, తన అనుచరుడు సుజిత్‌రెడ్డి ద్వారా సంప్రదింపులు జరిపారని రాయుడు ఆ వీడియోలో పేర్కొన్నట్లు సమాచారం. ముఖ్యంగా కోట దంపతులను రోడ్డు ప్రమాదంలో అంతమొందించాలని తనపై ఒత్తిడి తెచ్చినట్లు రాయుడు చెప్పడం గమనార్హం. ఈ వీడియోనే ఇప్పుడు ఎమ్మెల్యే మెడకు చుట్టుకునేలా కనిపిస్తోంది.గతంలో ఈ కేసులో అరెస్టయిన కోట వినుత, చంద్రబాబులు మొదటి నుంచి తాము నిర్దోషులమని వాదిస్తూనే ఉన్నారు. రాయుడు హత్యలో తమ ప్రమేయం లేదని, ఇదంతా రాజకీయ కుట్రలో భాగంగా తమను ఇరికించే ప్రయత్నమని వారు ఆరోపించారు. దీని వెనుక ఎమ్మెల్యే బొజ్జల హస్తం ఉందన్నది వారి ప్రధాన ఆరోపణ. ఇప్పుడు రాయుడి వీడియో బయటకు రావడం, అందులో బొజ్జల పేరు ప్రస్తావనకు రావడంతో కోట దంపతుల వాదనకు బలం చేకూరుతోంది. ఈ నేపథ్యంలోనే కోట దంపతుల వాంగ్మూలాన్ని, రాయుడి వీడియోను సాంకేతిక ఆధారంగా తీసుకుని చెన్నై పోలీసులు ఎమ్మెల్యేను విచారించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.శ్రీకాళహస్తి మండలం బొక్కసంపాళెం గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక కార్యకర్త శ్రీనివాసులు అలియాస్ రాయుడు గతేడాది జులై 7న అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. జులై 7న అదృశ్యమైన రాయుడి మృతదేహం మరుసటి రోజు చెన్నైలోని కూవం నదిలో తేలింది. అప్పట్లో ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. కేసు నమోదు చేసిన చెన్నై పోలీసులు దర్యాప్తు చేపట్టి కోట వినుత దంపతులతో పాటు వారి అనుచరులు గోపి, కారు డ్రైవర్ షేక్ దాసన్, శివకుమార్‌లను అరెస్టు చేశారు. అయితే, ఇది కేవలం వ్యక్తిగత కక్షల వల్ల జరిగిన హత్య కాదని, దీని వెనుక పెద్ద రాజకీయ హస్తం ఉందన్న అనుమానాలు అప్పట్లోనే వ్యక్తమయ్యాయి.ఈ కేసులో ఇటీవల జనసేనకే చెందిన పేట చంద్రశేఖర్‌ను పోలీసులు విచారించారు. ఆయన నుంచి సేకరించిన సమాచారం, రాయుడి వీడియో, కోట దంపతుల ఆరోపణలన్నింటినీ క్రోడీకరించుకున్న చెన్నై పోలీసులు.. తదుపరి చర్యగా ఎమ్మెల్యే బొజ్జలకు సమన్లు జారీ చేసే అవకాశం ఉంది. అయితే, బొజ్జల సుధీర్‌రెడ్డి మాత్రం ఈ ఆరోపణలను గతంలోనే ఖండించారు. రాయుడి హత్యతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కానీ, సాక్షాధారాలు వేరేలా ఉండటంతో పోలీసుల చర్య ఎలా ఉండబోతోందన్నది ఆసక్తికరంగా మారింది.ఒక కార్యకర్త హత్య కేసులో ఏకంగా సిట్టింగ్ ఎమ్మెల్యే విచారణకు హాజరు కావాల్సి రావడం రాజకీయంగా ఆయనకు ఇబ్బందికర పరిణామమే. ఒకవేళ రాయుడు వీడియోలో పేర్కొన్నట్లుగా.. కోట దంపతుల హత్యకు కుట్ర జరిగిందని రుజువైతే, ఈ కేసు రాష్ట్ర రాజకీయాల్లోనే సంచలనం సృష్టిస్తుంది. ఇది కేవలం హత్య కేసుగానే కాకుండా, రాజకీయ ప్రత్యర్థులను అంతమొందించేందుకు జరిగిన కుట్రగా మారే అవకాశం ఉంది. రానున్న రోజుల్లో చెన్నై పోలీసుల విచారణలో ఇంకెన్ని కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయో వేచి చూడాలి.

## దేశంలో పెట్టుబడుల ఆకర్షణలో ఏపీకి అగ్రస్థానం

-మొదటిపేజీ తరువాయి

ఇది గతేడాది ఇదే సమయంతో పోలిస్తే 11.5% అధికం. ఇందులో సింహభాగం, అంటే 51.2% పెట్టుబడులు కేవలం ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్రలోనే కేంద్రీకృతమయ్యాయి. ఈ మూడింటిలోనూ ఏపీ తిరుగులేని ఆధిపత్యంతో మొదటి స్థానంలో నిలవడం విశేషం.

**లోకేశ్ ఏమన్నారంటే...!**

ఈ అద్భుతమైన విజయంపై రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. "ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఇతరులను అందుకోవడం లేదు, వారిని దాటి ముందుకు దూసుకుపోతోంది. స్థిరమైన సంస్కరణలు, నిర్ణయాలు తీసుకోవడంలో వేగం, పెట్టుబడిదారులకు స్పష్టమైన భరోసా ఇవ్వడం వల్లే ఈ అసాధారణ ఫలితం సాధ్యమైంది. పారదర్శకమైన విధానాలతో కూడిన వాతావరణాన్ని సృష్టించడం, పరిశ్రమలకు పెద్దపీట వేయడం, చెప్పిన హామీలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంపైనే మా ప్రభుత్వం దృష్టి సారించింది" అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పెట్టుబడిదారుల స్నేహపూర్వక పాలన, అనుమతులలో వేగం, రంగాల వారీగా ప్రత్యేక విధానాలు, మౌలిక సదుపాయాలపై భారీగా దృష్టి పెట్టడమే ఈ విజయానికి కారణమని ప్రభుత్వం విశ్లేషిస్తోంది. ముఖ్యంగా ఓడరేవులు, పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్స్, ఇంధన, డిజిటల్ రంగాలలో మౌలిక వసతులను బలోపేతం చేయడం కలిసొచ్చింది. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులతో ప్రభుత్వం నిరంతరం జరుపుతున్న చర్చలు, స్థిరమైన విధానాలు, వేగవంతమైన పాలన కారణంగా తయారీ, పునరుత్పాదక ఇంధనం, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, మౌలిక సదుపాయాల రంగాలలో భారీ పెట్టుబడులు తరలివస్తున్నాయి. "వచ్చే ప్రతి పెట్టుబడి క్షేత్రస్థాయిలో ఫ్యాక్టరీలు, ఉద్యోగాలు, మన ప్రజలకు ఆర్థిక అవకాశాలుగా మారాలి. పెట్టుబడిదారులతో దీర్ఘకాలిక భాగస్వామ్యాలను నిర్మించడం, ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం కొనసాగిస్తాం" అని నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. ఈ ప్రదర్శనతో, భారతదేశ తదుపరి పారిశ్రామిక వృద్ధికి ఆంధ్రప్రదేశ్ ఒక కీలక చోదకశక్తిగా, పోటీతత్వ పాలనకు ఒక ప్రమాణికంగా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.

## భూ వివాదాల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

-మొదటిపేజీ తరువాయి

9వ తేదీ వరకు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇవాళ ఏపీ వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రుల చేతుల మీదుగా పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వేలాది గ్రామాల్లో సంబరంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ మొదలైందని తెలిపారు. జగన్ బొమ్మతో ఉన్న పాసు పుస్తకాల స్థానంలో రాజముద్ర ఉన్న వాటిని పంపిణీ చేస్తోండటంతో ప్రజల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**భూ సమస్యల పరిష్కారం..**

గత ప్రభుత్వ తప్పిదాలతో ప్రతి గ్రామంలో రెవెన్యూ సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయని అన్నారు. వివాదాలు లేని స్థలాలను కూడా రీ సర్వే పేరుతో అడ్డదిడ్డంగా చేసి వివాదాస్పదం చేశారని మండిపడ్డారు. భూమే ప్రాణంగా బతికే రైతన్నలకు భూ సమస్యలు లేకుండా చేయడం మన లక్ష్యమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం అసంబద్ధంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజలకు అభద్రతను దూరం చేశామని తెలిపారు. నేడు పాసుపుస్తకాల పంపిణీ ప్రతి ఇంట్లో కొత్త సంతోషాన్ని తెస్తోందని అన్నారు. పాసుపుస్తకాలపై తమ బొమ్మలకు నాటి పాలకులు రూ.22 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడం మన ప్రథమ కర్తవ్యం కావాలని సూచించారు. అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు నిర్దిష్ట సమయాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని ఆదేశించారు. మంత్రులు, జిల్లా కలెక్టర్లు ఈ విషయంలో ఎక్కువగా చొరవ తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## కొండగట్టు క్షేత్రానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్

-మొదటిపేజీ తరువాయి

ఉదయం 10గం.30ని. నుంచి 11 గం.30ని. మధ్య డిప్యూటీ సీఎం పవన్ కొండగట్టు క్షేత్రంలో పర్యటించనున్నారు.గతంలో ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న పవన్ ముక్కులు చెల్లించుకున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణాలకు సంబంధించిన అంశాలను అర్చకులు పవన్ కు వివరించారు. కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలపై సీఎం చంద్రబాబుతో పవన్ సమావేశమయ్యారు. టీటీడీ సహకారంతో కొండగట్టు క్షేత్రంలో నిర్మాణాలు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబును కోరారు. చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ చైర్మన్ తో పవన్ చర్చించారు. అనంతరం రూ.35.19 కోట్లు(ఝణ టబఅఎం) మంజూరుకు టీటీడీ బోర్డు అంగీకారం తెలిపింది. ఈ నిధులతో కొండగట్టు ఆలయంలో దీక్ష విరమణ మండపం, 96 గదుల సత్రం నిర్మాణాలు చేపట్టనున్నారు. ఒకేసారి 2 వేల మంది భక్తులు దీక్షలు విరమించేలా మండపాన్ని నిర్మించనున్నారు. శనివారం పవన్ తో కలిసి టీటీడీ ఛైర్మన్ బి ఆర్ నాయుడు, ఎమ్మెల్సీ హరిప్రసాద్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , టీటీడీ బోర్డు మెంబర్లు బి.ఆనందసాయి, ఇతర నేతలు పాల్గొనున్నారు. ఆలయం అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు, శ్రేణులతో పవన్ కళ్యాణ్(ఝఘఝఅ ఝశ్రీఝఅ) సమావేశం కానున్నారు. ఆ తర్వాత ఇటీవలి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన వారితో భేటీ అవనున్నారు. ఈ భేటీలు, సమావేశాలు కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్టులో జరగనున్నాయి.

## జగన్ హయాంలో అమరావతిని పట్టించుకోలేదు



-మొదటి పేజి తరువాయి

సదుపాయాలపై ప్రజాభిప్రాయ సేకరణ గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు మంత్రి నారాయణ. రాజధాని పనులు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. రూ.48 వేల కోట్లకు 2019లో టెండర్లు పిలిచామని చెప్పుకొచ్చారు. రూ.9 వేల కోట్ల విలువైన పనులు జరిగాయని వెల్లడించారు. గత ప్రభుత్వం రూ.3000కోట్ల చెల్లింపులను పెండింగ్‌లో పెట్టిందని ఆరోపించారు. గత ప్రభుత్వం వారి కాంట్రాక్టులు కూడా రద్దు చేయలేదని ప్రస్తావించారు. మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ టెండర్లు పిలిచామని గుర్తుచేశారు. అమరావతిలో వర్షాలతో రెండు నెలలు పనులు జరుగలేదని చెప్పుకొచ్చారు మంత్రి నారాయణ. పనులు జరుగుతున్న ప్రాంతాల లెవెళ్ల ఆధారంగా గ్రామాల రోడ్లు లెవెల్ చేస్తామని వివరించారు. అమరావతిలో అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2058కి జనాభా ఎంత పెరుగుతోందనే అంచనాతో వర్షపు నీరు, డ్రైన్లు, తాగునీటి వసతి ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. కాంట్రాక్టర్‌ల సమస్యలను పరిష్కరించేందుకు కొంత సమయం పట్టిందని చెప్పుకొచ్చారు. రెండు నెలల తర్వాత మళ్లీ ఈ గ్రామాలకు వస్తానని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# అల్ హ్యూమన్ స్వఛరేద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు

**జనవరి 02 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):**నెల్లూరు నగరంలోని స్థానిక ఈద్గామిట్టలో అల్ హ్యూమన్ స్వఛరేద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ అందించేందుకు ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు జిల్లా స్వఛరేద సేవా సంస్థల సమైక్య జిల్లా సెక్రటరీ ఐఎంఏ బాబా హాజరై మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధి సాధించే దిశగా ఇలాంటి శిక్షణ కేంద్రాలు ఎంతో ఉపయోగకరమని, మహిళా సాధికారతకు ఇవి బలంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అల్ హ్యూమన్ స్వఛరేద సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ హసన్ బేగ్, ఇన్స్ట్రక్టర్ అన్నపూర? మేడం, షహేన్నా మజీద్ ఇమామ్ మౌలానా ఇస్తియాక్ మహమ్మద్, SDPI పార్టీ జిల్లా అధ్యక్షులు ఇమామ్ బాషా, సీనియర్ న్యాయవాది సయ్యద్ నాసర్ భాష, టిడిపి ప్రతినిధి గౌస్ బాషా, ఖాదర్, సయ్యద్, యాస్థాని, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్, ముజీబ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.వక్తలు మాట్లాడుతూ, పేద మరియు వెనుకబడిన మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ అందించడం ద్వారా వారికి ఆర్థిక స్వావలంబన కల్పించడమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని నైపుణ్యాభివ ృద్ధి కార్యక్రమాలను కూడా చేపడతామని అల్ హ్యూమన్ స్వఛరేద సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించినందుకు హర్షం వ్యక్తం చేశారు.











# రైతుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం - రవీంద్రారెడ్డి



**బద్వేల్ జనవరి 2 (ప్రజా జ్యోతి న్యూస్) :** రైతులకు ఎటువంటి భూ సమస్యలు లేకుండా చేయాలనే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం రీ-సర్వే నిర్వహించి పట్టాదారు పాస్ బుక్కుల పంపిణీ కార్యక్రమాలు చేపట్టిందని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. కాశినాయన మండలం ఓబులాపురం లో శుక్రవారం పట్టాదారు పాస్బుక్కులు పంపిణీ కార్యక్రమంలో ఆయన హాజరయ్యారు. తాసిల్దార్ వెంకటసుబ్బయ్య, డిప్యూటీ తాసిల్దార్ రవిశంకర్,ఆర్.ఐ అమర్నాథరెడ్డి,రీ-సర్వే డిప్యూటీ తాసిల్దార్ లతో కలసి లబ్ధిదారులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. రైతుల అభివ ృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం క ృషి చేస్తుందన్నారు. రైతులకు భూముల విషయంలో ఎటువంటి సమస్య లేకుండా రీ-సర్వే జరిపించి నూతన పట్టాదారు పాసుబుక్కును పంపిణీ చేస్తుందన్నారు.. కావున ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతుల కోసం అనేక సంక్షేమ అభివ ృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. రీ-సర్వే జరగని గ్రామాలలో త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విశాఖలో జరిగే బహిరంగ సభకు డోన్ నుండి బయలుదేరిన సిఐటియు నాయకులు

**డోన్ ప్రజా జ్యోతి :** సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం ఆధ్వర్యంలో శుక్రవారం డోన్ నుండి సిఐటియు నాయకులు కార్యకర్తలు విశాఖ తరలి వెళ్లారు.ఈ సందరరేగా శివరాం మాట్లాడుతూ విశాఖపట్నంలో 2025 డిసెంబర్ 31న ప్రారంభమైన సిఐటియు అఖిల భారత 18వ మహా సభలు జనవరి 4 వరకు జరుగుతాయని నాలుగు రోజులపాటు భారత దేశ నలుమూలల నుండి 3000 మందికి పైగా ఎంపికైన వారితో ప్రతినిధుల మహాసభలు జరుగుతాయని చివరి రోజైన జనవరి 4 ఆదివారం ఉదయం లక్షలాది మందితో కార్మిక మహా ప్రదర్శన, సాయంత్రం భారీ బహిరంగ సభ జరుగుతుందని ఆయనతెలిపారు. సిఐటియు ఆవిరవించిన 55 సంవత్సరాల కాలంలో జరుగుతున్న 18వ అఖిల భారత మహాసభలు అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నవని దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కార్మిక వర్గం ఎన్నడూ లేనంతగా నేడు తీవ్రమైన గడ్డుకాలం ఎదుర్కొంటున్నదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పొరేట్లకు కొమ్ముకాసి కార్మిక ఉద్యమాలను అనిచివేస్తున్నాయని కార్మికులకు సంబంధించిన ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కరించడం లేదని ఒక వైపు ధరలు ఆకాశాన్ని అంటుతుంటే జీతాలు మాత్రం పాతాళంలో ఉంటున్నాయని అదాని అంబానీ వంటి కార్పొరేట్ ల ఆస్తులు మాత్రం వందల రెట్లు పెరుగుతుంటే దేశంలో అసమానతలు పేదరికం నిరుద్యోగం ఎన్నడూ లేనంత స్థాయికి దిగజారిన పరిస్థితులు ఉన్నాయన్నారు.ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో జరుగుతున్న మహాసభలు భారత దేశంలోని సంపద స ృష్టికర్తలు అయిన అసంఘటిత, సంఘటిత, స్కీమ్, కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ తదితర రంగాలలో పని చేస్తున్న కోట్లాదిమంది కార్మిక వర్గం సమస్యలపై చర్చించి భవిష్యత్ ఉద్యమానికి దిశా నిర్దేశం చేయనున్నదని అంతే కాక కార్పోరేట్ విధానాలకు ప్రత్యామ్నాయాలను రూపొందిం చబోతున్నదని కార్మిక వర్గం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపా డుకునేందుకు లేబర్ కోడ్స్ రద్దు అయేంతవరకు పోరా డనున్నదని కార్మిక వర్గ అనుకూలమైన విధానాలను అమలు చేయించడానికి పాలకవర్గంపై ఒత్తిడి పెంచడం కోసం సమర శంఖారావం పూరించనున్నదని అఖిల భారత మహాసభలలో చర్చించి రూపొందించిన కర్తవ్యాలను జనవరి 4న జరిగే బహిరంగ సభ వేదిక ద్వారా దేశవ్యాప్తంగా కార్మిక వర్గానికి పిలుపు ఇవ్వనున్నదని అందుకే ఈ మహా సభలకు ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్నదని ఆయన తెలిపారు.సీనియర్ నాయకులు జి.కొండయ్య,పి.రామాంజనేయులు,సిఐటియు మండల కో కన్వీనర్ బి.నాగమద్దయ్య,ఆశా వర్కర్స్ యూని యన్ జిల్లా సహాయ కార్యదర్శి బి.వెంకటేశ్వరమ్మ, టి.మహా లక్ష్మి,టి.హర్ష పద్మిని,నెంబర్ ఎల్లప్ప,రాజు 30 మంది కార్యకర్తలు విశాఖకు తరలి వెళ్లారు.



# సుబ్బమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి



**బద్వేల్ జనవరి 2 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ నియోజకవర్గం కాశినాయన మండలం గంగనపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త వల్లెపు గుర్రప్ప తల్లి సుబ్బమ్మ అనారోగ్యంతో మ ృతి చెందారు. విషయం తెలుసుకున్న బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ప్రభుత్వం ద్వారా అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆయనతో పాటు టీడీపీ నాయకులు కొండ నరసింహ రెడ్డి,పోలిరెడ్డి,మాజీ సర్పంచ్ సుబ్బయ్య,పీరవాలి, వెంకటేష్,గుర్రప్ప వెంకటరమణ, కొండయ్య,దస్తగిరి, మాబు షరీఫ్,సుబ్బయ్య తదితరులు ఉన్నారు.

# ప్రజా దర్బార్‌లో ప్రజా సమస్యలపై నేరుగా స్పందించిన ఎమ్మెల్యే



**బాపట్ల జనవరి 2 (ప్రజా జ్యోతి జిల్లా) :** బాపట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ %--% సీవీఏపీ (పీ%--%4) కార్యాలయంలో ప్రజా దర్బార్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వద్ద నుండి పిర్యాదులు, వినతులు స్వీకరించారు.ప్రజల సమస్యలను ఓర్పుతో వినిన ఎమ్మెల్యే ప్రతి పిర్యాదుపై సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యక్షంగా మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, విద్యుత్, పింఛన్లు, గ ృహనిర్మాణం, భూసంబంధిత సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యంగా పరిగణించాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకూడదని, అధికారుల నిర్లక్ష్యం సహించబోమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతి సమస్యకు నిర్దిష్ట గడువులో పరిష్కారం చూపాలని, ఫిర్యాదు చేసిన వారికి సమాచారం అందేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందరరేగా, ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య నేరుగా అనుసంధానం ఏర్పడుతుందని, సమస్యల పరిష్కారంలో ఇది సమర్థవంతమైన మార్గమని తెలిపారు. బాపట్ల నియోజకవర్గ అభివ ృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, సీవీఏపీ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మైనర్లు డ్రైవింగ్ చేస్తే జైలుకే.. తల్లిదండ్రులూ జాగ్రత్త!

### మత్తుకు దూరంగా..ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయండి: ఎస్సై బి.రామకృష్ణ




**కూనవరం,జనవరి 02 (ప్రజాజ్యోతి):** నేటి యువతే దేశానికి వెన్నెముక అని,అపసవ్య మార్గాల్లో ప్రయాణించి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని కూనవరం ఎస్సై బి.రామకృష్ణ హితవు పలికారు. శుక్రవారం కూనవరం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజలకు,యువతకు పలు కీలక సూచనలు చేశారు.కఠినంగా,మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని,దీనిపై రాజీ పడే ప్రసక్తి లేదని ఎస్సై స్పష్టం చేశారు. “అవగాహన లేని వయసులో వేగానికి ప్రాధాన్యత ఇచ్చి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు” అని ఆయన హెచ్చరిం చారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కూడా కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.తమ పిల్లల నడవడికపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని కోరారు.యువతను పట్టిపీడిస్తున్న మత్తు పదార్థాల వినియోగంపై ఎస్సై ఆందోళన వ్యక్తం చేశారు.గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే శారీరక,మానసిక ఆరోగ్యంతో పాటు ఉజ్వల భవిష్యత్తు చిన్నాభిన్నమవుతుందని అన్నారు.మండలంలో మత్తు పదార్థాల విక్రయాలు లేదా అక్రమ రవాణాపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.”ట్రాఫిక్ కట్టుదిట్టం”ఆక్రమణలు తొలగించాలి.. మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్యపై ఎస్సై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన రహదారికి ఇరువైపులా దుకాణదారులు ఆక్రమణలు చేపట్టడం వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని పేర్కొన్నారు.వ్యాపారస్తులు స్వఛరేదంగా రోడ్డు ఆక్రమణలను తొలగించి పోలీసు శాఖకు సహకరించాలి.నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలతో పాటు జరిమానాలు తప్పవు అని తెలిపారు.ఈ సమావేశంలో పోలీసు సిబ్బందితో పాటు స్థానిక మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.ప్రజలు చట్టం పట్ల గౌరవం కలిగి ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఎస్సై రామకృష్ణ పిలుపునిచ్చారు.

# భూ పట్టాదారుల పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం

### తహసీల్దార్: భారతి



**ప్యాపిలి జనవరి 02 ప్రజాజ్యోతి:** ప్యాపిలి మండలంలోని కలచట్ల గ్రామపంచాయతీలో ఎస్ రంగాపురం గ్రామంలో”ఆంధ్రప్రదేశ్ రీ-సర్వే ప్రాజెక్ట్” భూ పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు తహసీల్దార్ భారతి గారితో కలిసి పాల్గొన్న టీడీపీ నాయకులు జొన్నగిరి రంగస్వామి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు అనేది రాష్ట్రంలోని భూముల సమస్యలను పరిష్కరించడానికి, భూరికార్డులను ఆధునీకరించడానికి ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టు బీ గతంలో ప్రభుత్వం’వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు- భూ రక్ష’పథకం పేరుతో ఉన్న దీనిని ప్రస్తుతం “%ఝూ% రీ-సర్వే ప్రాజెక్ట్” గా మార్చి, గ్రామ సచివాలయం సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తున్నారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాల అమలుకు అవసరమైన కుటుంబ వ్యక్తిగత వివరాలను సేకరిస్తున్నారు.100 సంవత్సరాల తర్వాత భూములను రీ సర్వే చేసి, రైతన్నలకు స్పష్టమైన హక్కు పత్రాలను అందిస్తున్నారు. ఆధునిక సాంకేతికత (డ్రోన్, ఉపగ్రహ చిత్రాలు) ఉపయోగించి భూమి సరిహద్దులను ఖచ్చితంగా నమోదు చేసి, సేకరించిన డేటాను ప్రభుత్వ పథకాల అమలులో ప్రామాణికంగా ఉపయోగించడం జరిగింది. రైతన్నలకు ఏమైనా సందేహాలు ఉంటే పరిష్కరించడానికి హెల్ప్ లైన్ 8143679222 నెంబర్లు అందుబాటులోకి ఉంచారు.ఈ సర్వే తో భూ వివాదాలు తగ్గి,భూమి యాజమాన్యం పై స్పష్టత వస్తుంది. ప్రతి కుటుంబానికి సంబంధించిన డిజిటల్ రికార్డులు భవిష్యత్తులో ఉపయోగపడతాయి.ఈ కార్యక్రమంలో మండలసర్వేయర్ స్వరూప,వి ఆర్ ఓ లు సుదర్శన్, రమేష్,పురుషోత్తం, సోమశేఖర్, సర్వేయర్ మల్లికార్జున, %చీణూ% కూటమి నాయకులు, ఎమ్ నాగన్న, జె రామాంజినేయులు, కె సురేష్, ఎమ్ రాముడు డి శ్రీనివాసులు కార్యకర్తలు,సచివాలయం సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.లి

## బాపట్ల పురపాలక సంఘం - పన్నుల వసూళ్ల సమీక్ష



**బాపట్ల జనవరి 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో కమీషనర్ జి. రఘునాధ రెడ్డి సచివాలయ పరిపాలన, మౌళిక వసతుల కార్యదర్శులతో ఆస్తి పన్నులు, నీటి పన్నుల వసూళ్ల వేగవంతంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆర్థిక సంవత్సరం మార్చితో ముగియనున్న నేపథ్యంలో మిగిలిన బకాయి పన్నుల వసూళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. గత నెలల్లో పన్నుల వసూళ్లలో మంచి పురోగతి సాధించినందుకు సిబ్బందిని అభినందించి, పన్నులు చెల్లించిన గ ృహ యజమానులకు క ృతజ్ఞతలు తెలిపారు. జిఐఎస్,కారణంగా పెరిగిన పన్నుల విషయాన్ని గ ృహ యజమానులకు వివరించి సకాలంలో చెల్లించేలా అవగాహన కల్పించాలని సూచించారు. పట్టణ ప్రజలు బకాయి పన్నులు చెల్లించి పట్టణాభివ ృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో మునిసిపల్ ఇంజనీర్ ఎస్.ఎస్.ఆర్. క ృషా?రెడ్డి, రెవెన్యూ అధికారి అబ్దుల్ జబ్బార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు జి. శివ రామక ృష?, షేక్ ఇమామ్ పాల్గొన్నారు.

## సుండుపల్లి మరియు వీరబల్లి మండలాలను రాయచోటిలో కలపి అన్నమయ్య జిల్లాగా ప్రకటించాలి

యండిపిస్ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్



**రాయచోటి జనవరి 02 ప్రజా జ్యోతి :** రాయచోటి ప్రాంత అభివ ృద్ధి, ప్రజల సౌకర్యం ద ృష్ట్యా సుండుపల్లి మరియు వీరబల్లి మండలాలను రాయచోటి నియోజకవర్గంలో కలపాలని ఏపియం డి పిస్ గట్టిగా డిమాండ్ చేస్తున్నాము.ప్రస్తుతం ఈ రెండు మండలాల ప్రజలు పరిపాలనా, అభివ ృద్ధి సంబంధిత సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాయచోటితో భౌగోళికంగా, ఆర్థికంగా, సామాజికంగా బలమైన అనుసంధానం ఉన్నప్పటికీ వేరే నియోజకవర్గాల్లో ఉండటం వల్ల ప్రజలకు తగిన న్యాయం జరగడం లేదు. సుండుపల్లి నుండి రాజంపేట కు వెళ్ళుటకు సరైన బసు సౌకర్యం కూడా లేని పరిస్థితి ఉదయం ఒక్క పూట మాత్రమే బస్ సర్వీసు ఉంది అదే వీరబల్లి నుంచి ఒక్క బస్ సర్వీసు కూడలేదు. సుండుపల్లి నుండి రాయచోటి ప్రతి 15 నిమిషాలకు ఒక్క బస్ సర్వీసు కలదు. భౌగోళికంగా చూసుకుంటే రాజంపేటకు వెళ్ళాలి అంటే 60 కిలోమీటర్లు వెళ్ళాలి (సుదూర నల్లమల అటవీ ప్రాంతం 30 కిలోమీటర్లు మేర ప్రయాణించాలి).రాయచోటి 12 కిలోమీటర్లు దూరంలో కలదు మరియు నిముషం నిమిషానికి బస్ కలదు.కావున ప్రభుత్వము తక్షణమే స్పందించి సుండుపల్లి, వీరబల్లి మండలాలను రాయచోటి నియోజకవర్గంలో విలీనం చేయాలని మేము కోరుతున్నాము. ఇది ప్రజల దీరకాలిక అభివ ృద్ధికి, పరిపాలనా సౌలభ్యానికి ఎంతో ఉపయోగపడుతుంది.ప్రభుత్వం మా న్యాయమైన డిమాండ్‌ను పరిగణలోకి తీసుకుని తగిన నిర?యం తీసుకోవాలని ఆశిస్తున్నాము.

## ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తారీఖున జాబ్ క్యాలెండర్ అన్నారు

అబద్ధాలు చెప్పడంలో తండ్రిని మించిన తనయుడు లోకేష్ బాబు

నిరుద్యోగులకు ఇచ్చిన మాట నీటిమీద రాతలేనా లోకేష్ గారు

వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్



**రాయచోటి జనవరి 02 ప్రజా జ్యోతి :** రెండు సంవత్సరాలు నుండి మీరు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తారేమో అని చూశారు. చెయ్య లేదు. వైఎస్సార్సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జనవరి 1 వ తేదీన జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తా అన్నారు.2025 వ సంవత్సరం చెయ్యలేదు.ఈ రోజు జనవరి 2 వ తేదీ 2026 వ సంవత్సరం చెయ్యలేదు,ఎన్నికలకు ఎన్నికల ప్రచారంలో భాగంగా నిరుద్యోగులకు లోకేష్ బాబు చెబుతూ ముందు,డేట్,టైమ్ రాసుకోమన్నారు.జగన్ లాగా పారిపోయే బ్యాచ్ కాదు అన్నారు. లోకేష్ బాబుమరి జాబ్ క్యాలెండర్ విడుదల చెయ్యలేదు అంటే మీరు ఏమిటి నారా లోకేష్ గారు. అబద్దాలు చెప్పడంలో తండ్రిని మించిన తనయుడుగా మారారు మీరు ప్రతి సంవత్సరం 20 లక్షల ఉద్యోగాలు ఇస్తా, ఉద్యోగం లేని వారికి నెలకు 3000 వేల రూపాయలు నిరుద్యోగ భ ృతి ఇస్తా అన్నారు లోకేష్ గారు చంద్రబాబు గారు మరి ఇప్పటికీ రెండు సంవత్సరాలు అవుతున్నది ఇంతవరకు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదు మరి రాష్ట్ర నిరుద్యోగ యువతకు నెలకు 3000 రూపాయలు ఇస్తానన్నారు మరి ఇప్పటికి 20 నెలలు అవుతున్నది ఈ 20 నెలల్లో మీరు ఇప్పటికీ నిరుద్యోగ యువతి యువకులకు మీరు బాకీ పడిన డబ్బులు ఎంత అంటే అక్షరాల 60 వేల రూపాయలు మరి 60 వేల రూపాయలు ఎప్పుడు ఇస్తున్నారు లోకేష్ గారు, మరి 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ఇవ్వకపోగా 6 లక్షల ఉద్యోగాలు రద్దు చేశారు బాబు గారు మరి ఈనాడు రాష్ట్ర నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చిన మాట మరిచారు విద్యార్థులను నిరుద్యోగులను నిలువునా ముంచుతున్నారు బాబు గారు లోకేష్ గారు మరి నిరుద్యోగ యువతి యువతకు మీరు బాకీ పడిన 60 వేల రూపాయల డబ్బులు ఎప్పుడు ఇస్తారు చెప్పాల్సిన బాధ్యత మీ పైన ఉన్నది మరియు రెండేళ్లకు గాను ఉద్యోగ క్యాలెండర్ ఇంతవరకు రిలీజ్ చేయలేదు. మరి ఎప్పుడు రిలీజ్ చేస్తున్నారు మరి ఈ నిరుద్యోగులను ఎప్పుడూ ఉపాధి కల్పిస్తూ ఉద్యోగాలు ఇస్తున్నారు ఇప్పటికైనా కచ్చితంగా మాట చెప్పాల్సిన బాధ్యత మీ పై ఉన్నది లోకేష్ బాబు గారు దయవుంచి రాష్ట్రంలో అన్ని విధాల ఆర్థికంగా చితకపోయినా నిరుద్యోగులకు ఉపాధి కల్పించి వారికి న్యాయం చేయవలసిన బాధ్యత మీ పైన ఉంది మీరు చెప్పిన మాటకు కట్టుబడి దయవుంచి నిరుద్యోగుల వారికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోండి లోకేష్ బాబు గారు అని వైయస్సార్సీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్, లోకేష్ బాబు డిమాండ్ చేశారు లేనిపక్షంలో నిరుద్యోగులు యువతీ యువకులు ఈ ప్రభుత్వం పైన దండయాత్ర చేసే రోజులు దగ్గరపడ్డాయి అని లోకేష్ బాబుని హెచ్చరించారు.

# వ్యవసాయం నాజీవనాధారం!..





జనసేన పార్టీతోనే నాజీవితం

ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్"నాప్రాణం

జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ

వి.ఆర్.పురం,జనవరి2(ప్రజాజ్యోతి)వ్యవసాయం నాజీవనా ధారం!జనసేనపార్టీ తోనే నాజీవితం,ప్రయాణం,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,నా ప్రాణంమని,చెప్పే యువ నాయకులు,జనం కోసం పనిచేసే జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ ,వ్యవసాయ పనుల్లో బిజీ,బిజిగా గడుపుతున్నారు.ఆలస్యంగా మొదలైన వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రాజకీయ నాయకులు పొలంబాట పట్టారు.పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా వ్యవసాయ పనులు ఆలస్యంగా ప్రారంభించారు.సుమారు నెల రోజులుగా ఎండని,గడ్డకట్టే చలిని సైతం,లెక్కచేయకుండా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.హాలం పట్టి పొలంలో నాగలి దున్నుతూ "ప్రజాజ్యోతి,న్యూస్"రిపోర్టర్ చిక్కాడు. వివరాలు ఇలా!..ములకాల సాయికృష్ణ ,అనునేను ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ఆశయాలతో రాజకీయాలోకి వచ్చానని,ఆ ఆశయంతో జనసేన పార్టీలో పని చేస్తున్నానని,సహాయం చేయడమే నా లక్ష్యంమని,అవినీతికి ఆస్కారం లేకుండా జనసేన పార్టీ కోసం,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,కోసం,జనసైనికునిగా నిక్కార్సైన పాత్ర పోషిస్తానని సూచించారు. కష్ట పడి పనిచేయడం నా రక్తంలోనే ఉందని ఎవరికీ అన్యాయం చేయనని,ఇతరులపై ఆధారపడే పరిస్థితి వస్తే రాజకీయాల నుంచి శాస్వితంగా తప్పుకుంటానని చెప్పారు.ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ఉన్నంత వరకు జనసేన తోనే నాప్రయాణం మని,జనసేన పార్టీలోనే పార్టీ అభివ ృద్ధి కోసం నిరంతరం శ్రామిస్తానని తెలిపారు. జనసేనపార్టీ స్థాపించిన దగ్గరనుండి, నిస్వార్ధంగాపనిచేస్తున్నానని,పవనిజం నారక్తంలో అణువణువునా ప్రవహిస్తుందని,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ఆదేశిస్తే దేనికైనా సిద్ధమేనని పేర్కొన్నారు.ఇప్పటి వరకు ప్రజల్లోకి జనసేనపార్టీని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు తీవ్రంగా క ృషి చేస్తూ గ్రామగ్రామాన కమిటీల&గ్రూప్ల ఏర్పాటు చేశామని,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,పుట్టినరోజు వేడుకలు, ఘనంగా నిర్వహించామని, పాఠశాలలో పెన్ లు,పుస్తకాలు(నోట్ బుక్స్)పంపిణీ చేశామని వివరించారు.అన్నదానంకార్యక్రమాలు,ముగ్గుల పోటీలు, యువతకు వాలి బాల్ కిట్స్,అందజేద్దామని, జనసే నపార్టీని ప్రజల్లోకి తీసుకు వెళ్లే ప్రయత్నంలో ఎన్నో వ్యయ ప్రయాసలకు పడుతూ నిజాయితీతో పనిచేస్తున్నామని స్పష్టంచేశారు. కుటుంబ పోషణకోసం వ్యవసాయం,జనసేన పార్టీ కోసం ప్రతీరోజూ టైం కేటాయిస్తూ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నా నని, కూటమి నాయకులు సపోర్టుతో ముందుకు వెళ్తున్నామని వివరించారు.కూటమి నాయకులు,బొర్రా నరేష్ కుమార్, ముత్యాల రామారావు,బొర్రా నరసింహ రావు,బీరక సూర్య ప్రకాష్ రావు,వాళ్ళ రంగారెడ్డి,పాయం వెంకయ్య, స్పూర్తితో పనిచేస్తూ జనసేన బలోపేతం దిశగా గ్రామ గ్రామానపార్టీ కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.యువతే లక్ష్యంగా సాంప్రదాయ ఓటింగ్ పై(ఓట్ బ్యాంకుపై)ద ృష్టి పెట్టా మని,ప్రస్తుతం వ్యవసాయ పనుల్లో బిజీగా ఉన్నానని, పనులు పూర్తి కాగానే పార్టీ విధి విధానాలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తామని తెలిపారు. ఏజెన్సీ గ్రామాల్లో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,అభిమానుల జనసేన కార్యకర్తలు నిర్దిష్టమైన పార్టీ కార్యకలాపాల్లో పాలుపంచుకుంటూ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నారని వారి అభిప్రాయాలను భాగస్వామ్యం చేస్తూ! మండల కమిటీ పని చేస్తుందని,త్వరలో జనసేన పార్టీ వీర మహిళ బాగుల ప్రమీల రాణి, ఆధ్వర్యంలో గ్రామాల్లో మహిళా కమీటీలు ఏర్పాటుచేసి ప్రజల్లోకి వెళ్తామని, ఆయన చెప్పారు.పార్టీకి పల్లెల్లో విస్త ృతంగా ప్రచారం చేసేందుకు ప్రత్యేక చొరవతో రణాళికా బద్ధంగా అనూ హ్యమైన రీతిలో,జనసేన పార్టీకి జవసత్వాలు తీసుకు వచ్చే ప్రయత్నాలు చేస్తున్నామని సూచించారు.యువ నాయకత్వానికి ప్రజలు సహాకరుంచాలని విజ్ఞప్తి చేశారు.

# భూమి రికార్డుల్లో విప్లవాత్మక మార్పులు

: రీ-సర్వే కార్యక్రమంలో మంత్రి



**బాపట్ల జనవరి 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** రాష్ట్రంలో భూమికి సంబంధించిన అన్ని సేవలను పూర్తిస్థాయిలో సరళీకృతం చేస్తూ, భావి తరాలు భూ సమస్యలతో ఇబ్బందులు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.కొల్లూరు మండలం దోనేపూడి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రాజముద్రతో నూతన రీ-సర్వే పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ జిల్లా స్థాయి కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభను మంత్రి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ దస్త్రాల ప్రదర్శనను బాపట్ల ఎంపీ తెన్నేటి క ృష? ప్రసాద్, సిసిఎల్ఏ ముఖ్య కమిషనర్ జయలక్ష్మి, జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవ వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, సంయుక్త కలెక్టర్ భావన విశిష్టలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని 17,500 రెవెన్యూ గ్రామాల్లో భూ వివాదాలు అధికంగా ఉన్న నేపథ్యంలో వాటికి శాశ్వత పరిష్కారం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి రీ%--%సర్వే నిర్వహించడం ద్వారా భూమి రికార్డుల్లోని లోపాలను పూర్తిగా తొలగిస్తున్నామన్నారు. 1922కు సంబంధించిన పట్టా భూముల సమస్యలను పరిష్కరిస్తూ, రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి తావు లేకుండా పారదర్శక పాలన అమలు చేస్తున్నామని, లంచం అడిగినా లేదా అధికారుల త ప్పిదాలు రుజువైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే ఉద్యోగాల నుంచి తొలగింపుకూ వెనుకాడబోమన్నారు. రైతుల భూములకు ఆధార్, మొబైల్ నెంబర్లను అనుసంధానం చేస్తూ సేవలను మరింత వేగవంతం చేస్తు న్నామని వివరించారు.ఈ కా ర్య క్రమం ద్వారా భూ సమ స్యలు పూర్తిగా పరిష్కారమవుతాయని ఎంపీ తెన్నేటి క ృష? ప్రసాద్ పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక సాంకేతికతతో రెవెన్యూ సేవలు అందుబాటులోకి వచ్చాయ న్నారు.రీ-సర్వే పట్టాదారు పాసు పుస్తకాలు రాజముద్రతో అందించడం చారిత్రాత్మకమని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. తరతరాలుగా ఎదురవుతున్న భూ సమస్యలకు ఇప్పుడు స్పష్టమైన పరిష్కారం లభిస్తోం దన్నారు.సిసిఎల్ఏ ముఖ్య కమిషనర్ జయలక్ష్మి మాట్లాడుతూ, గ్రామ సచివాలయాల వద్దనే ఆన్‌లైన్ ద్వారా రెవెన్యూ శాఖకు సంబంధించిన ఐదు కీలక సేవలు పొందవచ్చున్నారు. క్యూఆర్ కోడ్ ఉన్న పాసు పుస్తకాల ద్వారా భూమి మ్యాప్, సరిహద్దులు సులభంగా తెలుసుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు.జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్.వి మాట్లాడుతూ, రీ-సర్వే ద్వారా భూ సమస్యలకు సంపూర? పరిష్కారం లభిస్తోందన్నారు. వెబ్‌ల్యాండ్ ద్వారా భూ వివరాలన్నీ అందుబాటులోకి వచ్చాయని, సోమవారం నుంచి రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు.సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట వివరాలు వెల్లడిస్తూ, ఈ నెల 9వ తేదీ వరకు 11 మండలాల్లోని 29 గ్రామాలలో పాసు పుస్తకాల పంపిణీ జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 31,760 పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీఓ రామలక్ష్మి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు పాల్గొన్నారు

## ఏజెన్సీని ముంచెత్తుతున్న మంచు తెరలు!...




**వి.ఆర్.పురం,జనవరి2(ప్రజాజ్యోతి) :** ఏజెన్సీలో మంచు దుప్పటి పరిచినట్టు ఉంది ఎన్నడూలేని విధంగా మంచు కమ్మేస్తుంది.ఉదయం వాహన దారులు జాగ్రత్తలు తీసుకోవాలి. ఉదయం జాగింగ్ చేసేవారు జాగ్రత్తలు తీసుకోవాలి. తీరాదగ్గరకు వచ్చే వరకు ఒకరికి ఒకరు కనిపించే అవకాశం లేదు. విపరీతమైన చలి,విపరీతమైన మంచు,ఉదయం9 గంటల వరకు ఇదే పరిస్థితి.వయస్సు మళ్ళిన వారు జాగింగ్ కు దూరంగా ఉండాలి,నిమ్ము, ఆయాసం, జలుబు,దగ్గు,ఉన్న వయస్సు50 ఏళ్ళు పైబడిన వారు.మంచులో,చలిలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.ఏది ఏమైనా ఉదయం విపరీతంగా మంచు కురుస్తుంది.ప్రక ృతి ప్రేమికులు మంచు తెరలను జాగింగ్ చేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవు



**పోదూరు, జనవరి 2,:(ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ):.**సంక్రాంతి పండగ సందర్భంగా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ అన్నారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కొమ్ముచిక్కాలలో శుక్రవారం కోడిపందాలవల్ల ప్రజలకు ఇబ్బందులు పడకుండా ఆయన పోలీస్ సిబ్బంది తో కలిసి ప్రజలను చైతన్య పరుచుటకు గ్రామ సభ ఏర్పాటు చేసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్బంగా ఎంఎస్ ఫాజిల్ మాట్లాడుతూ సంక్రాంతి పండగ రోజులలో సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడి పందేలు, పేకాట, గుండాట, చెక్క బొమ్మ లాంటి ఆటలపై డబ్బు పెట్టి ఆడడం ప్రజల జీవితాలను నాశనం చేస్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎలాంటి పరిస్థితులలో ఉపేక్షించేది లేదన్నారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిని, కోడి పందేల జూదరులను, కోడి కత్తుల తయారీదారులను, పేకాట శిబిరాల నిర్వాహకులపై ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు. కావున ఎవరైనా కోడిపందాలు నిర్వహించినా, వారికి ఆశ్రమం కల్పించినా, కోడిపందెలకు స్థలంఇచ్చి ప్రోత్సాహించినా వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ముందు జాగ్రత్త తీసుకోవాలని కోరారు ఎక్కడైనా కోడి పందాలు, జూదం ఇతర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే సంబంధిత పోలీసుస్టేషన్‌లో లేదా డయల్ 100 కు సమాచారం తెలియజేయాలని కోరారు.అనంతరం అక్కడ గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పోలీస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్




**గుర్రంకొండ, జనవరి 02 ప్రజా జ్యోతి :** గుర్రంకొండ మండలం సంగసముద్రం గ్రామంలో జరిగిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే జరిగిన గ్రామాలలో పట్టాదారు పాసుపుస్తకాలపై బొమ్మలను తీసివేసి రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలను రెవెన్యూ గ్రామసభలలో పంపిణీ చేయనున్నారని పేర్కొన్నారు. రీసర్వే ద్వారా పలు రెవిన్యూ, భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందన్నారు. నూతన పాసు పుస్తకాలలో తప్పులు దొర్లితే అర్జీ పెట్టుకొని వెంటనే సమస్యను పరిష్కరించుకోవచ్చని ప్రజలకు సూచించారు. అనంతరం సంగసముద్రం గ్రామానికి చెందిన పలు రైతులకు జిల్లా సంయుక్త కలెక్టర్ చేతుల మీదుగా నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందించారు.

## పురుషోత్తపట్నంలో అంగరంగ వైభవంగా భద్రాద్రి రామయ్యకు రాపత్తు సేవ



**ఎటపాక,జనవరి 02 (ప్రజాజ్యోతి):** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,పోలవరం జిల్లా,ఎటపాక మండలం, పురుషోత్తపట్నం గ్రామంలో సీతారామచంద్ర స్వామివారిని మంగళ వాయిద్యాలతో,కోలాటాల బ ృందంతో రంగవల్లికల మధ్య స్వామివారిని గొప్ప ఊరేగింపుగా తీసుకువచ్చి గ్రామంలోని రామాలయంలో శుక్రవారం ఘనంగా రాపత్తు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నపిల్లలచే కూచిపూడి, కథాకేళి భరతనాట్యం,కోలాటం నిర్వహించడం జరిగింది. భక్తులు గ్రామస్తులు అందరూ కలిసి 200 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి రాపత్తు సేవను తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుందూరు రామిరెడ్డి,అర్తిమల్ల రామచంద్రరావు,ఆకుల శ్రీనివాస్,గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి,విజ్జిగిరి రవితేజ,పుట్టి శ్రీనివాస్, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, దుద్దుకూరు శ్రీనివాసరావు,సారెడ్డి ఏడుకొండలు రెడ్డి,అన్నెం జై చంద్ర రెడ్డి,పుట్టి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన బాపట్ల జిల్లా ఎస్పీ



**బాపట్ల జనవరి 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతిని) :** నూతన సంవత్సరం-2026ను పురస్కరించుకుని బాపట్ల జిల్లా పోలీస్ అధికారి బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని డీజీపీ కార్యాలయంలో గురువారం జరిగిన ఈ భేటీలో జిల్లా ఎస్పీ డీజీపీకి పుష్పగుఛరే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలను జిల్లా ఎస్పీ అభినందించారు. దీనికి స్పందించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్, జిల్లా ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ వ్యవస్థ ప్రజలకు మరింత చేరువై, నమ్మకంతో సమర్థవంతమైన సేవలు అందించే దిశగా పనిచేయాలని సూచించారు.

## ఫారెస్ట్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**డోన్ ప్రజా జ్యోతి :** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని ఫారెస్ట్ కార్యాలయం నందు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫారెస్ట్ రేంజర్ పి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి సెలబ్రేషన్ చేసుకున్నారు. డోన్ ఫారెస్ట్ రేంజర్ పి ప్రవీణ్ కుమార్ మరియు డిఆర్ఓ రవీంద్ర నాయక్ సెక్షన్ ఆఫీసర్ మౌలాలి బనగానపల్లె ఎఫ్ ఎస్ ఓ శివశంకర్ ఎఫ్ బి ఓ విషు? ఎఫ్ బి ఓ శకుంతల ఎఫ్ బి ఓ సునీత ప్యాపిలి సెక్షన్ ఆఫీసర్ మణిధర్ నాయుడు ఎఫ్ బి ఓ సురేంద్ర అల్లా బకాసు ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

## సాయికుమార్‌ను అభినందించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. రాజరాజేశ్వరి




**పోడూరు, జనవరి2,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).:** అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల, పాలకొల్లు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ జె సాయికుమార్ (ఫస్ట్ బీఎస్సీ కంప్యూటర్ సైన్స్) మల్లారెడ్డి యూనివర్సిటీ, హైదరాబాద్‌లో డిసెంబర్ 22 నుండి 28, వరకు నిర్వహించిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్-2025 లో విజయవంతంగా పాల్గొన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరపున ఈ శిబిరంలో పాల్గొని కళాశాలకు మంచి గుర్తింపు తీసుకొచ్చిన సాయికుమార్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. రాజరాజేశ్వరి శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ లో భాగంగా జాతీయ ఐక్యతను పెంపొందించడం,వివిధ రాష్ట్రాలు, సంస్క ృతులు, భాషల మధ్య స్నేహభావం కలిగి ఉండాలన్నారు .సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు, వివిధ రాష్ట్రాల న ృత్యాలు, పాటలు, సంప్రదాయాల ప్రదర్శన,సామాజిక అవ గాహన కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు. సామాజిక సమస్య లు, జాతీయ విలువలపై చర్చలు,నాయకత్వ నైపుణ్యాల అభివ ృద్ధి యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించు కోవా లన్నారు. దేశభక్తి భావన పెంపకం, జాతీయ సమగ్రత, ఐక్యత˘పై అవగాహన,వ్యక్తిత్వ వికాసం కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ వర్క్, ఆత్మవిశ్వాసం అభివ ృద్ధి, సేవా కార్యక్రమాలు - స్వఛతే, ఆరోగ్యం, పర్యావరణ పరిం˘క్ష ణ వంటి కార్యక్రమాలు, సాంస్కృతిక స్నేహ బంధాలు, వివిధ రాష్ట్రాల విద్యార్థులతో స్నేహం, పరస్పర గౌరవం మొదలైనవి అలవర్చుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. సాయికుమార్ కు ప్రిన్సిపల్ తో పాటు వైస్ ప్రిన్సిపల్ టి కృష్ణ , ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ కె భద్రాచలం, తెలుగు విభాగాధిపతి డాక్టర్ బి వెంకట స్వామి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం రామకృష్ణ ,డాక్టర్ విజయలక్ష్మి,ఇతరఅధ్యాపకులుఅభినందనలు తెలి యజే శారు.

## ఉదయగిరి టు చెన్నై కి సూపర్ లగ్జరీ బస్సు ను సద్వినిగించుకోండి....

### జన విజ్ఞాన వేదిక నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్..






**ఉదయగిరి జనవరి 2 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఉదయగిరి మెట్ట ప్రాంత ప్రజల సౌకర్యార్థం సౌకర్యార్థం ఉదయగిరి నుండి చెన్నైకు సూపర్ లగ్జరీ బస్సును శుక్రవారం నుండి ప్రారంభిస్తారని, ఉదయగిరి డిపో మేనేజర్ రమేష్ కుమార్ తెలిపారు. ఈ చక్కటి అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలందరూ స్వాగతిస్తున్నారని, జన విజ్ఞాన వేదిక నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు బెజవాడ బాలగురవయ్య లు తెలిపారు. ఎన్నో రోజుల తర్వాత తిరిగి మరల ఉదయగిరి టు చెన్నై సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యాన్ని ఉంచడం చాలా సంతోషంకరమని తెలిపారు. ఉదయగిరి నుండి చెన్నైకి వెళ్లడానికి మహిళలు, వ ృద్ధులు, పిల్లలు ,చాలా కష్టనష్టాలు పడుతూ.... ప్రయాణం చేస్తున్నారని ఇప్పుడు అందరూ సౌకర్యవంతంగా సెమీ లగ్జరీ బస్సులో ప్రయాణించవచ్చని తెలియజేశారు. అదేవిధంగా నెల్లూరు నుండి ఉదయగిరి కి రావడానికి రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ఉన్న బస్సును ఎనిమిది గంటల 30 నిమిషాలకు మార్చవలసిందిగా డిపో మేనేజర్ కు విజ్ఞప్తి చేశారు.


## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..

### సేఫ్టీ మేనేజర్ ఖాదర్ వలీ



**చాగలమర్రి జనవరి 2( ప్రజా జ్యోతి ) :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జాతీయ రహదారి సేఫ్టీ మేనేజర్ ఖాదర్ వలీ అన్నారు. శుక్రవారం చాగలమర్రి టోల్ ప్లాజా వద్ద రహదారి భద్రతపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా రూట్ ఆఫీసర్ కుతుబుద్దీన్ భాష, టోల్ ప్లాజా మేనేజర్ లింగమయ్య ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓవర్ బ్రిడ్జిలు, జీబ్రా క్రాసింగ్ లు మాత్రమే రాధా చారులు ఉపయోగించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. సురక్షితంగా గమ్యం చేరేందుకు పరిమితి ప్రకారం వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పెట్రోలింగ్ సిబ్బంది, టోల్ ప్లాజా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో నేడు హిందూ సమ్మేళనం..!



**ఉదయగిరి,జనవరి 2 (ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి పట్టణంలోని టిటిడి కళ్యాణ వేదిక నందు నేడు భారీ ఎత్తున హిందూ సమ్మేళనం జరుగుతుందని కార్యక్రమ నిర్వాహకులు తెలియజేశారు. గత వారం రోజులుగా ఇంటింటికి తిరుగుతూ సమ్మేళనానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రికలు పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ కార్యక్రమాల వివరాలను తెలిపారు. ఉదయం 8:30 గంటలకు శోభయాత్ర, 10 నుంచి 11 గంటలకు ఆధ్యాత్మిక సందేశం,11 గంటల నుంచి రుక్మిణి శ్రీక ృష?ల కల్యాణోత్సవం, లక్ష తులసి అర్చన,మధ్యాహ్నం ఒక గంటకు భోజనాలు సాయంత్రం ఐదు గంటలకు గ్రామోత్సవం ఉంటుందన్నారు. ఈ సమ్మేళనానికి విశిష్ట అథిది గా లలితా భరద్వాజ దత్త పీఠాధిపతులు బ్రహ్మశ్రీ రామాయణం మహేశ్వర స్వామి, ప్రధాన వక్తగా ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ భరత్ కుమార్ పాల్గొంటారని తెలిపారు. అలాగే ఈ హిందూ సమ్మేళనానికి హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## వెండి ఆభరణాల దొంగలను పట్టుకోండి...

### పోలీసులకు ఆదేశాలు ఇచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిల



**చాగలమర్రి రూరల్ జనవరి 2( ప్రజా జ్యోతి ) :** చాగలమరి మండలంలోని మద్దూరు గ్రామంలో ఆలయంలో జరిగిన వెండి ఆభరణాల అపహరణ పై ఆరా తీస్తూ దొంగలను పట్టుకోవాలని ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ శుక్రవారం ఎస్సై సురేష్ ను ఆదేశించారు. ఎమ్మెల్యే మద్దూరు గ్రామానికి వెళ్లి ఆలయంలో చోరీకి గురైన వెండి ఆపరణాలను దొంగతనం చేసిన వారిని త్వరగా పోలీసులు అదుపులోకి తీసుకుంటారని ప్రజలకు తెలియజేశారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా 20 లక్షల రూపాయల భజన మందిరానికి మంజూరు కావడం జరిగిందని, అలాగే తన సొంత నిధులతో సంక్రాంతి లోపు ఆలయ ప్రాంగణంలో బండ పరుపు వేయిస్తానని హామీ ఇచ్చారు. ధ్వజస్తంభం కూడా ఏర్పాటు చేయిస్తానని గ్రామస్తులకు తెలిపారు. ఆలయాల వద్ద గుర్తుతెలియని వ్యక్తుల ఆచూకీ తెలుసుకోవాలన్నారు. పోలీసులు ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఈమె వెంట టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహుడు, టిడిపి నాయకుడు సల్ల నాగరాజు యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, భూమా అభిమానులు ఉన్నారు.

## భూమిపై సంపూర్ణహక్కులు భూమి యజమానికే చెందుతాయి

### - సబ్ కలెక్టర్ అజయ్ కుమార్







**ఆదోని జనవరి 02 (ప్రజా జ్యోతి):** రైతుల భూమి పై సర్వ హక్కులు భూమి యజమానికె చెందుతుందని ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి)అజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆదోని డివిజన్ లోని ఆదోని మండలం అరేకల్ గ్రామం, గోనెగండ్ల మండలం వేముగోడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ హక్కుల పత్రాల స్థానంలో రాజముద్ర తో నూతనంగా రూపొందించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన వాటికి ముఖ్య అతిథిగా ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్ పాల్గొని పాల్గొని రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందరరేగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ భూమిపై ఉన్న సర్వ హక్కులు భూమి యజమానికే చెందుతాయని, రైతుల భూ హక్కులను భద్రపరిచే ఉద్దేశంతోనే ఈ నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నట్లు తెలిపారు. భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేలా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతోందని అన్నారు. రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రైతులకు భద్రత, నమ్మకం కల్పించడమే లక్ష్యంగా ఈ సంస్కరణలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నూతన పట్టాదారు పాస్ పుస్తకాల ద్వారా రైతులకు స్పష్టమైన భూ హక్కులు లభించడంతో పాటు, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయోజనాలు అందుతాయని తెలిపారు.

# రసూల్‌పల్లిలో మలేరియా డెంగ్యూ నివారణపై అవగాహన కార్యక్రమం విజయవంతం

## సి.కె. దిన్నె వైద్యాధికారులు

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి జనవరి 2 :** కడప జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణ దిశగా జిల్లా ఆరోగ్య శాఖ నిరంతరం చర్యలు చేపడుతోంది. జిల్లా మలేరియా అధికారి మనోరమ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి.కె. దిన్నె వైద్యాధికారి డా. రాఘవేంద్రతో కలిసి పి ఎచ్ సి సి.కె. దిన్నె పరిధిలోని రసూల్‌పల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందరరేగా గ్రామ ప్రజలకు దోమల పెరుగుదల నివారణ చర్యలు, దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధుల లక్షణాలు, నివారణ పద్ధతులు మరియు చికిత్సపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఇటీవలి కాలంలో కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తున్న స్క్రబ్ టైఫస్ వ్యాధి లక్షణాలు, ప్రమాదాలు మరియు సరైన సమయంలో చికిత్స పొందాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా వివరించారు. ఈ సందరరేగా జిల్లా మలేరియా అధికారి "ఫ్రైడే డ్రై డే కార్యక్రమ ప్రాధాన్యతను వివరించారు. ప్రతి శుక్రవారం గ్రామస్థులంతా తమ ఇళ్లలో మరియు పరిసరాల్లో నీరు నిల్వ ఉన్న అన్ని ప్రదేశాలను ఖాళీ చేసి శుభ్రం చేయడం ద్వారా దోమల ఉత్పత్తిని పూర్తిగా అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా పాటిస్తే డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను సమర్థవంతంగా నియంత్రించవచ్చని అవగాహన కల్పించారు. మనోరమ మాట్లాడుతూ, ఇళ్ల చుట్టూ నీరు నిల్వ కాకుండా చూసుకోవాలని, నీటి ట్యాంకులు, కుండీలు, డబ్బాలు, పనికిరాని టైర్లు, కొబ్బరి చిప్పలు తదితరాల్లో నీరు నిల్వ ఉండకుండా తరచూ శుభ్రపరచాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణమే ఆరోగ్యానికి మేలని పేర్కొన్నారు. డా. రాఘవేంద్ర మాట్లాడుతూ, జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, వాంతులు, శరీరంపై దద్దుర్లు, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపించిన



వెంటనే స్వయంగా మందులు వాడకుండా ప్రభుత్వం గుర్తింపు పొందిన అర్హత గల వైద్యుల వద్దనే చికిత్స పొందాలని గ్రామస్తులకు సూచించారు. అనధికారిక వైద్యుల వద్ద అశాస్త్రీయ చికిత్సలు తీసుకోవడం వల్ల ప్రాణాపాయం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన పరీక్షలు మరియు చికిత్సలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆరోగ్య శాఖ సిబ్బంది సూచనలను పాటిస్తూ ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి పరిసరాల పరిశుభ్రతను కాపాడాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి కార్యాలయం నుంచి మలేరియా సబ్ యూనిట్ అధికారులు శివశంకర్ రెడ్డి, మురళీధర్, స్థానిక ఆరోగ్య పర్యవేక్షకులు జనార్దన్, ఆరోగ్య సహాయకులు బ్రహ్మయ్య, రసూల్‌పల్లి సమాజ ఆరోగ్య అధికారి గణపతి, ఆరోగ్య సహాయకులు శారద, మల్లేశ్వరి, ఇతర ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంవిశాలాంధ్ర పత్రిక

## విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై సంతోష్ కుమార్



**వి.ఆర్.పురం,జనవరి2(ప్రజాజ్యోతి) :** నిజాయితీకి ప్రజల పక్షాన నిలిచిన,డైలీ న్యూస్ పేపర్ విశాలాంధ్ర డైలీ పేపర్ ని (పత్రిక),ఎస్సై సంతోష్ కుమార్, తెలిపారు, వరరామచంద్రాపురం,పోలీస్ స్టేషన్"తన చాంబర్"లో శుక్రవారం విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన వార్తలు సేకరించి,వాటిని (పత్రిక) పేపర్లో ప్రచురించి మంచి పేరు తీసుకు రావాలని ఆయన తెలిపారు. సమాజానికి కావాల్సిన వార్తలు,సేకరించి సమాజాభివృద్ధికి తోడ్పడాలనికోరారు. మంచి పత్రిక,మంచి ఆలోచనతో ముందుకు వెళ్లాలని,పత్రిక విలువలు కాపాడేందుకు,కృత నిశ్చయంతో పని చేయాలని సూచించారు. శ్రమజీవుల పట్ల అంకిత భావంతో పనిచేసే ఏకైన పత్రిక విశాలాంధ్ర పత్రికని కొనియాడారు. విశాలాంధ్ర పత్రిక ఎంతోప్రసిద్ధి చెందిన పత్రికని, అన్నారు. 2026 విశాలాంధ్ర కార్యక్రమంలో ఏ ఎస్సై రాధాకృష్ణ , సిబ్బంది,పాల్గొన్నారు.

# అగ్నిబాధిత ఆదివాసీ కుటుంబానికి జె.కె.సి చైర్మెన్ జమాల్ ఖాన్ ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ




**పోలవరం జిల్లా చింతూరు, (ప్రజా జ్యోతి) జనవరి 2:** చింతూరు మండలంలోని పెదశీతనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో కొండపడల్లి గ్రామానికి చెందిన వంజం బద్రయ్య అనే ఆదివాసీ గిరిజనుడి ఇల్లు గత శుక్రవారం నాడు ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురై కాలిపోయింది. కుటుంబ సభ్యులు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్ళగా ప్రమాదం సంభవించటంతో ఇంట్లే ఉన్న విలువైన సామాన్లతో పాటుగా అన్ని వస్తువులు కాలిబూడిదైనాయి. కట్టు బట్టలతో వంజం బద్రయ్య కుటుంబం రోడ్డుప పడింది. గ్రామ పెద్దలు ఈ విషయాన్ని జెకేసి ట్రస్ట్ చైర్మెన్ మహ్మద్ జమాల్ ఖాన్ కు తెలియచేసినారు. సంఘటన జరిగి రోజు ఘటనా జరిగిన బాధిత కుటంబాన్ని ఆయన సందర్శించి 50 కేజీల బియ్యం రగ్గులు అందజేసి ఇంటి నిర్మాణానికి కావలసిన సామాగ్రి ఇనుప పైపులు సిమెంట్ రేకులు స్థంబాలు అందజేస్తానని ధైర్యం చెప్పి హామి మేరకు శుక్రవారం నాడు బాధితులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో మర్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సాల్మన్ రాజు. యండి రియాజ్. బొక్కిలి రాంబాబు. పొడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు-మాలపల్లి-కోసిగి రహదారి అభివృద్ధికి భూమిపూజ





## -ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు జనవరి 02(ప్రజా జ్యోతి):** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలోఎమ్మిగనూరు-మాల పల్లి-కోసిగి రహదారి అభివృద్ధి పనులకు ఎమ్మిగనూరు ఎమ్మె ల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ఘనంగా భూమిపూజ (శంకుస్థాపన) నిర్వహించారు. ఆర్ & బీ (రోడ్లు & భవనాలు) శాఖ ఆధ్వర్యంలో రూ. 5 కోట్ల వ్యయంతో ఈ రహదారి అభివృద్ధి చేపట్టనున్నారు. సుమారు 30 సంవత్సరాల క్రితం ఈ రహదారిని దివంగత నేత బి.వి. మోహన్ రెడ్డి నిర్మించగా, ఇప్పుడు ఆయన తనయుడు, ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి గారు తిరిగి ఆధునీకరణ పనులు ప్రారంభించడం విశేషం. ఈ రహదారి పూర్తయితే రైతులకు పంటల రవాణా మరింత సులభమవడంతో పాటు, వ్యాపారులు, మార్కెట్ యార్డు కార్యకలాపాలకు ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. ప్రాంత అభివృద్ధి దిశగా ఇది మరో కీలక అడుగని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్&బి శాఖ అధికారులు, మునిసిపల్ కమిషనర్, కర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్,మండలనాయకులుమరియుకార్యకర్తలు పాల్గొన్నారు.

# రంపాడ్ రోడ్డు నుండి రెడ్డి కొట్టాల మీదుగా బసనపల్లి వరకు రోడ్డు విస్తరణ చేయాలి.






## సిపిఐ డిమాండ్

### రోడ్డు ఆనుకొని ఉన్న బావులను పూడ్చి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త తీసుకోవాలి -సిపిఐ

### కుంగుతున్న రెడ్డి కొట్టాల చెరువు కట్ట పై రోడ్డు ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు. సిపిఐ ఆగ్రహం

**పోరుమామిళ్ల (ప్రజా జ్యోతి ప్రతినిధి) : జనవరి 02 :**పోరుమా మిళ్ల , రంపాడు రోడ్డు నుండి, రెడ్డి కొట్టాల మలుపు వరకు ఉన్న మలుపులు, బావులను పూడ్చి ప్రమాదాలు జరగకుండా అధికారులు జాగ్రత్త వహించాలని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ వారి బృందం తో శుక్రవారం రోడ్డు పరిశీలన చేయడం జరిగింది. ఈ సందరరేగా సిపిఐ నాయకులు మస్తాన్,కేశవలు మాట్లాడుతూ పోరుమామిళ్ల రంపాడు రోడ్డు నుండి ప్రతిరోజు. అధిక లోడుతో వెళుతున్న వాహనాలు వందల కొద్ది వెళ్లడం, అలాగే వర్షాలు బాగా కురిసి ,రెడ్డి కొట్టాల చెరువు నిండి కట్టంతా కృంగిపోతూ ,ఒకసారి తూము వద్ద రంధ్రం కూడా పడడం జరిగింది దానికి తోడు రెండు కిలోమీటర్ల దూరంలోపు ఆరు బావులు రోడ్డు ఆనుకొని ఉండడం వలన రోడ్డు కృంగిపోతూ ఉన్నది అలాగే నెర్రెలు భారీ రోడ్డు వెంపటి ఉన్న కంపచెట్లను, రోడ్డు పనులు చేసేవారు మామా అన్న రీతిలో డోజర్ తో వారాలంపటి గీకించి రోడ్డంతా శుభ్రం చేశాము అన్న రీతిలో బిల్లులు చేసుకోవాలని చూడడం చాలా బాధాకరం. ఒకపక్క ఈ రోడ్డు వెంబడి ప్రతిరోజు స్కూల్ వాహనాలు 20 వాహనాలు వస్తూ ఉంటాయి తరువాత ఆటోలల్లో, వందలాదిమంది కూలీ పనులకు వెళ్లే రైతులు వెళుతూ ఉంటారు, మరియు పై భాగంలో బసనపల్లె ,నల్లేరు కొట్టాల, సావిశెట్టి పల్లె ప్రాంతాల ఉన్న పొలాలలో అరటి, బొప్పాయి, జామ, శీని, దానిమ్మ, వర్రీ, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు లాంటి పంటలు కొనుగోలు చేసేందుకు ప్రతిరోజు వందల పైబడి ఆటో మినీ లారీ, పెద్ద లారీలు వెళ్లాల్సిన పరిస్థితి, కానీ రోడ్డు చూస్తే పది అడుగుల వెడల్పు కూడా లేకపోవడం ఎదురుగా వాహనం వస్తే పక్కకు సైడ్ కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొన్నది కనుక ఆర్ అండ్ బి అధికారులు, జిల్లా కలెక్టర్ చొరవ చేసి వెంటనే రంపాడు నుంచి బసనపల్లె వరకు వెళ్ళు రోడ్డును విస్తరణ చేసి ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏరియా సమితి పక్షాన అధికారులకు తెలియజేయడమైనది లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు కోడూరు కేశవ, ఎర్రబల్లె ప్రసాద్, శ్రీనివాసులు, హసన్ వల్లి,జైపాల్, వెంకటసుబ్బయ్య, యాకోబ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# శానిటేషన్, మున్సిపల్ సిబ్బందిని సన్మానించిన 14వ వార్డు టిడిపి ఇన్చార్జి అశోక్ కుమార్



**గుంతకల్లు జనవరి 2 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్లు ఇంచార్జి నారాయణ ఆదేశాల మేరకు రాజేంద్ర నగర్ నందు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందరరేగా పరిసరాలు పూర్తిగా శుభ్రంగా ఉంచడానికి 5 రోజులు పూర్తిగా పురవీధులను శుభ్రంగా ఉంచి పర్యవేక్షణ చేసిన శానిటేషన్ మరియు మున్సిపల్ సిబ్బందికి 14వ వార్డ్ తెలుగు దేశం పార్టీ ఇంచార్జి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో శానిటేషన్, మున్సిపల్ సిబ్బందిని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు మేకల జయచంద్ర,రవి, పృథ్వీ, వినోద్ మరియు ఆలయ అధ్యక్షులు భాస్కర్ రంగయ్య,సెక్రటరీ నారాయణ స్వామి, సుధాకర్ గుప్తా, జాయింట్ సెక్రటరీ సుదర్శన్ బాబు, ఉపాధ్యక్షు లు రమేష్ రెడ్డి, పాల్గొనడం జరిగింది.

# రైతుల ఆత్మగౌరవం దెబ్బతీశారు

టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు (ప్రజా జ్యోతి వీసీ పుల్లయ్య న్యూస్) :** రీ- సర్వే పూర్తయిన పొలాలకు పట్టాదారు పాస్ పుస్తకాలను జిల్లా టీడీపీ అధ్యక్షుడు భూపేష్ రెడ్డి రైతులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందరరేగా జమ్మలమడుగు మండలం కొత్తగుంట పల్లెలో పట్టాదారుపాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. భూపేష్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతుల పట్టాదారు పాసు పుస్తకాలపై వ్యక్తుల ఫోటోలు ముద్రించి రైతుల ఆత్మగౌరవం దెబ్బతీసిందని, కూటమి ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికిందన్నారు. ఈ విధానంతో రైతుల కళ్ళల్లో సీఎం చంద్రబాబు నాయుడు ఆనందం నింపారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీ ఎస్సీ ఎస్టీ మీడియా ఓనర్స్ అసోసియేషన్ 2026 డైరీ ఆవిష్కరించిన ప్రముఖులు





**ప్రజాజ్యోతి రిపోర్టర్ ముమ్మిడివరం :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మీడియా ఓనర్స్ అసోసియేషన్ నూతన సంవత్సరం 2026 డైరీ ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ ప్రెసిడెంట్,వైస్ ప్రెసిడెంట్ లు ఎస్ రత్నజ్యోతి, పి విజయ భాస్కర్ కుమార్ ల ఆధ్వర్యంలో జిల్లా ప్రముఖులు ఆవిష్కరించారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.నిశాంతి వారి కార్యాలయంలో నూతన సంవత్సరం 2026 డైరీలను జిల్లా కమిటీ సభ్యులు సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ఎస్పీ రాహుల్ మీనా వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వైసిపి ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అమలాపురంలో నూతన సంవత్సరం ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ మీడియా ఓనర్స్ డైరీ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ ఎం. వి. సూర్జం, సంయుక్త కార్యదర్శి జంగా రవి, కార్యవర్గ సభ్యులు యేళ్ల శ్రీను, యేళ్ల సూర్య తదితరులు పాల్గొన్నారు.

# సి సి రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**జనవరి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని రాజేశ్వరి కాలనీ నందు వికసిత్ భారత్ - జి రామ్ జి నిధులు 1 కోటి రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి,కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి,టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్,నాయకులు బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,మాజీ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి,శివాలయం చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారుతి ప్రసాద్ రెడ్డి,పంచాయతీ రాజ్ డి.ఇ లక్ష్మీనారాయణ రెడ్డి,ఏ.ఇ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణార్పణం జరిగితే గాని అధికారులు రోడ్డు మరమ్మత్తులు చేపట్టరేమో?

చిన్నపాటి వర్షానికే గుంతలు పడుతున్న రోడ్డు తూతూ మంత్రంగా మరమ్మత్తులు

పోరుమామిళ్ళ అంబేద్కర్ సర్కిల్ నుండి కమ్మవారిపల్లి వరకు రోడ్డును బాగు చేయాలని. జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు.



**పోరుమామిళ్ల (ప్రజా జ్యోతి ప్రతినిధి) జనవరి 02:** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు. పోరుమామిళ్ల మండలం బద్వేల్ రోడ్డులో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నుండి. కమ్మవారిపల్లి వరకు రోడ్డు చాలా అద్వాన పరిస్థితులు ఉందని గత నాలుగు సంవత్సరాల కాలం నుండి రోడ్డును పట్టించుకునే వారే లేరని ప్రజలు వాహనదారులు మోటార్ సైకిల్ దారులు. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కమిటీ వారికి ఫిర్యాదు చేయడం జరిగినది. అందులో భాగంగా ఈరోజు రోడ్డును పరిశీలించి గుంతలు పడిన రోడ్డును బాగు చేయాలని ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రతిరోజు ప్రతి దినం ఈ రోడ్డు పైన తిరుగుతున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజల ఆందోళన చెందుతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు. కాంట్రాక్టర్లు వెంటనే రోడ్డు మరమ్మతులు చేయించాలని సోమవారం. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది. ప్రతిరోజు వాహనదారులు మోటార్ సైకిల్ దారులు మరియు నిత్యం క్రిందపడి దెబ్బలు తగులుతున్నాయి అయినా గాని ఎవరు పట్టించుకున్న పాపాన పోవడం లేదని వెంటనే రోడ్డు మరమ్మత్తులు కాలయాపన చేయకుండా చేపట్టాలని సోమవారం నాడు జిల్లా కలెక్టర్ వారికి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తరపున ఫిర్యాదు చేయబోతున్నాం. ఈ కార్యక్రమంలో భాగంగా. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు. జిల్లా కన్వీనర్ డాక్టర్ బి సుజిత్ కుమార్. ఏ భాస్కర్ రెడ్డి. కానుక సురేష్ పాల్గొనడం జరిగింది.

# కడప నగరపాలక సంస్థ కమిషనర్ పర్యటన





**కడప ప్రజాజ్యోతి జనవరి 2 :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి నగరంలో పర్యటనలో భాగంగా వెస్ట్ జోన్ మరియు సౌత్ జోన్ ప్రాంతాలను సందర్శించారు. వెస్ట్ జోన్ పరిధిలోని పాలేంపల్లె ప్రాంతంలో ప్రజలతో మాట్లాడిన కమిషనర్, రోజువారీ చెత్త సేకరణ సక్రమంగా జరుగుతున్నదా?, కాలువల శుభ్రత పనులు నిర్వహిస్తున్నారా? అనే అంశాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పారిశుద్ధ్య కార్మికుల హాజరును తనిఖీ చేసి, పల్లె ప్రాంతంగా ఉన్న ఈ ఏరియాలో మరింత విస్తృతంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ శ్రీ రాకేష్ చంద్ర, ఆరోగ్య అధికారి డా. రమేష్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ మహేంద్రతో పాటు ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ రిమ్స్ వద్ద ఉన్న అంబేద్కర్ భవన్‌ను సందర్శించి, భవనం సుందరికరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భనలో మునిసిపల్ కార్పొరేషన్ ఎస్.ఈ. శ్రీ చిన్నకేశవ రెడ్డి, డీడీ సోషల్ వెల్ఫేర్ శ్రీమతి సరస్వతి, డీఎఈఈలు, ఈఈలు పాల్గొన్నారు.తదుపరి 16వ డివిజన్ సచివాలయాన్ని సందర్శించిన కమిషనర్, అక్కడ జరుగుతున్న వివిధ సర్వేలపై ఆరా తీశారు. డివిజన్ పరిధిలో నిర్వహిస్తున్న శానిటేషన్ పనుల వివరాలను తెలుసుకొని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.

**జనవరి 2 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ప్రతి రోజు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ప్రజలకు ఉదయం 7గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నాము. రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ గార్ల ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇప్పటికే నాలుగు వారాలు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ప్రజలు తెలియజేసిన సమస్యలను పరిష్కారం దిశగా చేపట్టవలసిన చర్యలు అధికారులతో కలసి ఎప్పటి కపుడు సమన్వయం చేస్తున్నాం, పరిష్కారం అయ్యే ప్రతీ సమ స్యను పరిష్కరిస్తాం .టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పై నగర మాజీ మే యర్ నంది మండలం భా ను శ్రీ, క్లస్టర్ ఇంఛార్జులు జల దంకి సుధాకర్, సాబీర్ ఖాన్, కనపర్తి గంగాధర్, కో క్లస్టర్ ఇంచార్జ్ విషప్రియ, నెల్లూ రు రూరల్ నియోజకవర్గ టడిపి మైనారిటీ అధ్యక్షుడు అ స్లాం, 28వ డివిజన్ టిడిపి అధ్య క్షుడు చెక్కా సాయి సునీ ల్, 33వ డివిజన్ టిడిపి అధ్యక్షు డుకరణంహ జరత్ నాయు డు, 2వ డివిజన్ టిడిపి అధ్య క్షుడు మేకలఅనిల్ యాదవ్, టిడిపినా యకులుసు బ్రహ్మణ్యంరాఘవ, ాల్గొన్నారు.




# ప్రజలకు సేవ చేయడంలో ఎప్పుడూ ముందుంటా....






నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

వాటర్ ప్లాంట్ల ఏర్పాటు సులభమే నిర్వహణే కష్టం.అందుకే మెయింటినెన్స్ బాధ్యత చేపట్టాం

అల్లీపురం క్రాస్ రోడ్డు వద్ద హైవేపై వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు

కూటమి పార్టీల నేతలందరం సమన్వయంతో పనిచేసి నెల్లూరును ప్రగతిపథంలో నడిపిస్తాం

**జనవరి 2 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** తోటపల్లిగూడూరు మండలం ముంగలదొరువులో వీపీఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంటు ప్రారంభోత్సవం, రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ సందరరేగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముంగలదొరువులో వాటర్ ప్లాంటు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం చాలా సులభం...వాటి నిర్వహణే కష్టసాధ్యం. ఫౌండేషన్ తో పాటు ఎంపీ ల్యాడ్స్ తో ఏర్పాటు చేసిన అనేక ప్లాంట్లు నిర్వహణ సరిగా లేక మూతపడే పరిస్థితి. అందుకే ఈ మెయింటినెన్స్ బాధ్యతను వీపీఆర్ ఫౌండేషన్ చేపట్టింది. చాలా పాత ప్లాంట్లు కూడా విజయవంతంగా పనిచేస్తున్నాయి. ఉదయగిరిలో ఏర్పాటు చేసిన 40కి పైగా ప్లాంట్లు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. ప్రజలకు సేవ చేయడంలో ఎప్పుడు ముందుంటా ఎంపీ పదవి అదనపు బాధ్యత మాత్రమే ఎంపీగా ప్రభుత్వం నుంచి అదనపు నిధులు తీసుకురాగ లుతున్నాం. జాతీయ రహదారి నుంచి అల్లీపురం వెళ్లే మార్గం లోనూ హైవేపై అండర్ పాస్ నిర్మాణానికి ప్రతిపాద నలు పంపాం. ..మంజూరు కాగానే అక్కడ కూడా బ్రిడ్జి నిర్మిస్తాం. మెడికవర్ హాస్పిటల్ వద్ద ఆర్వోబీ నిర్మాణానికి రూ.118 కోట్లు మంజూరు చేయించాం..అది టెండర్ దశలో ఉంది.ప్రజలకు ఏది అవసరమో అది చేయడానికి ఎప్పుడూ ముందుంటాం.జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా అనుభవం ఉన్న రవిచంద్రను నియమించడం శుభపరిణామం.ఈ విషయంలో చంద్రబాబు నాయుడు మంచి నిర?యం తీసుకున్నారు. నెల్లూరు అంత ఈజీ జిల్లా కాదు. భవిష్యత్తులో చాలా కష్టపడాల్సివుంటుంది.టీడీపీ నాయకులతో పాటు కూటమి పార్టీల నేతలందరం సమన్వయంతో ముందుకు సాగి జిల్లాను ప్రగతిపథంలో నడిపిస్తాం.కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర యాదవ్, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, ఏపీ ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ జెడ్.శివప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్ చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు తదితరులు.


# "పోలీసు దౌర్జన్యాలను సహించం" - కాకాణి



**జనవరి 2 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వెంకటాచలం మండలం, ఇడిమేపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బెల్లంకొండ గురువయ్య ను వెంకటాచలం పోలీస్ స్టేషన్ లో నిర్బంధించి, వెంకటాచలం సర్కిల్ ఇన్స్ పెక్టర్ బూతులు తిట్టడం, కొట్టడంతో పాటు, చిత్రహింసలకు గురిచేయడంతో, సర్కిల్ ఇన్స్ పెక్టర్ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడి, పెన్నా హాస్పిటల్ లో ప్రాణాపాయస్థితిలో ఉన్న గురువయ్యను పరామర్శించి, మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా??కాకాణి గోవర్ధన్ రెడ్డి గారు.

- కూటమి పాలనలో పోలీసులు బరితెగించి, అధికార పార్టీ నాయకులకు సలాం కొడుతూ, వాళ్ల దగ్గర గులాంగిరి చేస్తూ, ప్రతిపక్షానికి చెందిన వ్యక్తులను హింసించడం క్షమించరాని నేరం.
- వెంకటాచలం సీఐ సుబ్బారావు అధికార పార్టీ నాయకులకు కొమ్ము కాస్తూ, అధికార పార్టీ నాయకుల అడుగులకు మడుగులు ఒత్తుతూ, తాను అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను నిత్యం వేధింపులకు గురి చేస్తున్నాడు.
- బెల్లంకొండ గురవయ్య ఆత్మహత్యకు పాల్పడి, ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడాన్ని చూస్తుంటే, సంబంధిత పోలీసులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి, చర్యలు చేపట్టవలసిందిగా జిల్లా ఎస్పీ గారిని కోరుతున్నాం.
- బెల్లంకొండ గురువయ్యను వెంకటాచలం సీఐ సుబ్బారావు కొట్టడంతో పాటు, తీవ్ర పదజాలంతో బూతులు తిట్టడంతో సహించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.
- బెల్లంకొండ గురువయ్య ఆత్మహత్యయత్నంతో తల్లడిల్లి పోతూ, ఆవేదన చెందుతున్న కుటుంబసభ్యులను చూస్తుంటే మనసు చలించిపోతుంది.
- పోలీసులు అధికార పార్టీ నాయకులను సంత ృప్తి పరిచేందుకు ప్రతిపక్ష పార్టీలకు చెందిన వ్యక్తులపై దాడులు చేయడం, అవమానపరచడం ఆనవాయితీగా మారిపోయింది.
- మీడియా ముందు మాట్లాడినా, ప్రభుత్వాన్ని, అధికార పార్టీని ప్రశ్నించినా వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేసి, దారుణంగా హింసించడం దుర్మార్గం.
- ఇప్పటికే వెంకటాచలం సీఐ సుబ్బారావు అవినీతి అక్రమాలపై కృష? కాంత్ గారు ఎస్పీగా ఉన్నప్పుడు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా, అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరించిన క ృష?కాంత్ ఎటువంటి చర్యలు చేపట్టలేదు.
- వెంకటాచలం సీఐ సుబ్బారావు పై ఇప్పటికే పలు ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఎస్పీ గారు విచారణ చేపట్టి తక్షణమే సస్పెండ్ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం.
- జిల్లాలో పోలీసులు శాంతి భద్రతలను కాపాడడంలో, నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో శాంతి భద్రతలు అదుపు తప్పాయి.
- పోలీసు యంత్రాంగం శాంతి భద్రతలపై ద ృష్టి పెట్టకుండా, ప్రతిపక్షాల వారి ఫ్లెక్సీలు తొలగించడం, అధికార పార్టీ నాయకుల ఫ్లెక్సీలు కట్టడమే తమకు ముఖ్యం అన్నట్లుగా విధులు నిర్వహిస్తున్నారు.
- బెల్లంకొండ గురువయ్య కుటుంబానికి అండగా నిలవడంతో పాటు, వేధించిన సీఐ సుబ్బారావు, తదితరులపై విచారణ చేపట్టి తక్షణ చర్యలు తీసుకోని నేపథ్యంలో, న్యాయస్థానాన్ని ఆశ్రయించైనా నిందితులైన పోలీసు అధికారులను గుర్తించి తగు చర్యలు తీసుకునే విధంగా న్యాయపోరాటం చేస్తాం.
- పోలీసులు ఇదే పంథాను కొనసాగిస్తే, ప్రజలందరూ ఏకమై, పోలీస్ స్టేషన్లను ముట్టడించే పరిస్థితి ఏర్పడితే, జరగబోవు సంఘటనలకు పోలీస్ శాఖ బాధ్యత వహించాల్సిందే!
- జిల్లా ఎస్పీ గారు చొరవ తీసుకొని అడ్డగోలుగా వ్యవహరిస్తూ, విచ్చలవిడిగా అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న సర్కిల్ ఇన్స్ పెక్టర్ సుబ్బారావు లాంటి వారి మీద విచారణ జరిపించి, చర్యలు చేపట్టకపోతే ప్రజల్లో పోలీస్ శాఖ పట్ల ఉన్న నమ్మకం మసకబారుతుంది.
- జిల్లాలో ఎక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అన్యాయం జరిగినా, అండగా నిలిచి, అన్ని విధాలా ఆదుకోవడంతో పాటు, ఏ స్థాయి అధికారి అయినా నిలదీస్తాం, ప్రజల ముందు దోషులుగా నిలబెట్టుతాం తప్ప, ఉపేక్షించే పరిస్థితి లేదు.

# మున్సిపల్ పెట్రోల్ బంకు అవినీతిపై అనంతపురం ఆర్డీ విచారణ



**జనవరి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక కొత్రపాడు రోడ్డు లోని మున్సిపల్ పెట్రోల్ బంకులో జరిగిన అవినీతిపై విచారణకు శుక్రవారం అనంతపురం మున్సిపల్ రీజినల్ ఆర్డీ నాగరాజు విచ్చేశారు. 2021 వ సంవత్సరం నుంచి మున్సిపాలిటీ పెట్రోల్ బంకులో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ 2022 సంవత్సరం నుంచి 2025 - 2026వ సంవత్సరం వరకు రూ. 1.23 కోట్లకు పైగా అప్పులు ఇచ్చినట్లు ఇప్పటికే విచారణలో వెల్లడైన నేపథ్యంలో ప్రవీణ్ కుమార్ కు సంబంధించిన అకౌంట్ లు అన్నింటిని పరిశీలించి ఎంత మేరా అవినీతి జరిగిందన్న విషయం ప్రభుత్వానికి నివేదిక ఇస్తానని ఆర్డీ వివరించారు. ఖచ్చితంగా విచారణ పూర్తయ్యాక చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2022 వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఎందుకు మున్సిపల్ పెట్రోల్ బంక్ లావాదేవీలు పరిశీలించలేదన్న విషయం పై విచారిస్తామని తెలిపారు. విచారణ పూర్తయ్యాక బాధ్యులైన కమిషనర్లు, సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని ఆర్డి వెల్లడించారు.ప్రొద్దుటూరులో ఉన్న లక్ష్మీ ట్రావెల్స్ మూతపడి ఏళ్లు గడుస్తున్న 31 లక్షలు అప్పులు ఇచ్చామని పెట్రోల్ బంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ వెల్లడి పై విచారణ జరుపుతామన్నారు. పెట్రోల్ బంకులో వచ్చిన డబ్బును క్రెడిట్ కార్డులకు ఇవ్వడం పై కూడా విచారణ చేస్తున్నామని ఆర్డీ వివరించారు.

# పిల్లల భవిష్యత్తే లక్ష్యంగా విద్యా సామగ్రి పంపిణీ

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**జనవరి 2 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ... కలెక్టర్ కు పలువురు అందించిన విద్యాసామగ్రిని విద్యార్థులకు అందజేసిన కలెక్టర్ శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి ఒకటిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ...జిల్లా కలెక్టర్ కు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు అందించిన విద్యాసామగ్రిని పేద విద్యార్థులకు కలెక్టర్ అందజేశారు. పిల్లల భవిష్యత్తే లక్ష్యంగా విద్యార్థుల విద్యాభివ ృద్ధి, ఆరోగ్యంపై ప్రత్యేక ద ృష్టి సారిస్తూ, జిల్లాలోని పిల్లలకు నిఘంటువులు, నోట్ పుస్తకాలు తదితర విద్యా సామగ్రి, పండ్లు, స్వీట్లు.. పంపిణీ చేశారు. ఈ క్రమంలో జనవరి 01వ తేదీన నగరంలోని ఆర్. కె. నగర్ లో గల జనహిత - వాత్సల్య అనాథాశ్రమంలో చదువుతున్న విద్యార్థులకు 250 విద్యాసామాగ్రి, స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. అలాగే శుక్రవారం కావలి లో గల ఎస్ సి బాలికల హాస్టల్ విద్యార్థులకు కలెక్టర్ అందజేశారు.

జిల్లా కలెక్టర్ పంపిణీ చేసిన విద్యాసామాగ్రి, ఆహార పదార్థాలు :లాంగ్ నోట్ పుస్తకాలు 834, షార్ట్ నోట్ పుస్తకాలు - 368, పరీక్ష ప్యాడ్లు - 138, పెన్సిళ్లు - 180,పెన్లు - 795, పెన్-పెన్సిల్ కాంబో బాక్స్‌లు - 40 ప్యాకెట్లు, కలర్ క్రేయాన్లు - 10 ప్యాకెట్లు, నిఘంటువులు - 262, అట్లాస్‌లు - 9,ఇంగ్లీష్ వ్యాకరణ పుస్తకాలు - 4,వాల్మీకి రామాయణం పుస్తకాలు - 7 ..వీటితో పాటు ఆపిల్స్ - 90, నారింజలు - 130 స్వీట్లు - 4 కిలోలు, కేక్ - 1 కిలో...ఆహార పదార్థాలను కలెక్టర్ పంపిణీ చేసిన వాటిల్లో ఉన్నాయి. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి చదువుకు అవసరమైన పుస్తకాలు, లేఖన సామగ్రిని అందించడం ద్వారా వారి విద్యా ప్రగతికి తోడ్పాటు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కలెక్టర్ గారు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో ఆకాంక్షించారు.



# ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు కావాలి

తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్



**బద్వేల్ జనవరి 2 (ప్రజా జ్యోతి న్యూస్) :** ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు కావాలని ,ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేల రూపాయలు పోగొట్టుకోవద్దని తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలం తొట్టిగారిపల్లె లో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భేగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ, గర్భవతి నుండి డెలివరీ వరకు వైద్య సిబ్బంది తగిన జాగ్రత్తలను తీసుకుంటుందన్నారు ప్రతి గ్రామంలో వ్యాధులపై సర్వే నిర్వహించి, అవసరం ఉన్నచోట అక్కడక్కడ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, మెరుగైన చికిత్సను అందించడం జరుగుతుందన్నారు. వైద్య అధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ, వైద్యుని సలహా లేనిదే సొంత వైద్యం ప్రమాదకరం అన్నారు. వాతావరణంలో మార్పులు రావటం ,చలి ఎక్కువగా కావడంతో జలుబులు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ కాచి వడకట్టిన నీటినే తాగాలన్నారు. గ్రామంలో వైద్య సిబ్బంది నిరంతరం సర్వే నిర్వహిస్తున్నమన్నారు. పట్టణములకు పోకుండా వి హెచ్ సి, 104 మరియు అవసరం ఉన్నచోట మెడికల్ క్యాంపులను నిర్వహించి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం అనంతరం నూతన సంవత్సరం సందర్భేగా వైద్యాధికారులు రాజేష్ కుమార్ ,వినయ్ కుమార్ లకు, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, సిహెచ్ఓ చంద్రావతి, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్వోలు, ఏఎన్ఎంలు ఆశాలు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి ,వారి సేవలను కొనియాడారు.

# అనాథ శవానికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ అంత్యక్రియలు



**జనవరి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ అహమ్మద్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, క ృప ఆగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనలకు చలి రగ్గులుపంపిణీ చేసిన చిన్న జీయర్ స్వామి. అనంతగిరి జెడ్పిటిసి గంగరాజు. సర్పంచ్ మోసియా.







**అనంతగిరి మండలం. జనవరి3. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.:** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. టొకూరు పంచాయతీ. జాకర వలస. బోరి బోరివలస. కుమ్మరి వలస. ఎగువ శోభ పంచాయితీ. ఎగువ శోభ. ఫోర? ఫోదర్. పూలగూడగ్రామాలగిరిజనులకు చిన్న జీయర్ స్వామి సహకారంతోమండల గిరిజన సంఘం ఆధ్వర్యంలో సుమారు వెయ్యి చలి రగ్గులు శుక్రవారం నాడు చిన్న జీయర్ స్వామితో కలిసి అనంతగిరి మండల జడ్పిటిసి గంగరాజు.టోకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ కిల్లో మొసియా తదితరులు పంపిణీ చేశారు. ఈ సందర్భేగా స్వామీజీ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో చలి తీవ్రతఅధికంగా ఉన్నందున పేద గిరిజనుల పరిస్థితి గమనించి ఏజెన్సీ ప్రాంతంలో సుమారు ఎనిమిది వేల చలి రగ్గులు పంపిణీ చేసేందుకుసిద్ధం చేశామని అందులో భాగమే టోకూరు. ఎగువ శోభ గ్రామపంచాయతీల గిరిజనులకు చలి రగ్గులు పంపిణీ చేశామని స్వామీజీ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర గిరిజన సంఘం నాయకుడు సురేంద్ర మాట్లాడుతూ ఎంత సంపాదించినా ఏ హోదాలో ఉన్న సహాయం చేసే గుణం మనిషికిఉండాలని ఆ మనసున్న మహా మనిషి చిన్నజీయర్ స్వామిజిఅనిసురేంద్రఅన్నారు. అదేవిధంగా జడ్పిటిసి గంగరాజు. మోసియా మాట్లాడుతూపేదగిరిజనులచలి కష్టాలనుగుర్తించి విలువైన చలి రగ్గులను స్వామీజీ పంపిణీ చేయడం గిరిజనులను ఆదుకోవడం సంతోషకరమైన విషయంగా పరిగణిస్తూ స్వామీజీ సహకారానికి గిరిజనులుగా మేము రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలోటోకూరుమాజీ సర్పంచ్ సారాదోన్ను. గిరిజనసంఘం నాయకులు కిండంగి రామారావు. గమ్మెల దేవన్న. పేసా కమిటీ సభ్యులు పాంగి గోపన్న. పాంగిఅప్ప ల స్వామి. గమ్మెల భీమరాజు.పాంగిఅప్పలస్వామి.మాజీసర్పంచ్ సొంటరి సుబ్బారావు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు బ్యాగులు పంపిణీ..

బ్యాగులు పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు జీవయ్య





**చాగలమర్రి జనవరి, 2( ప్రజా జ్యోతి) :** మండలంలోని ఉపాధ్యాయులకు శుక్రవారం ఉపాధ్యాయ సంఘం నాయకులు, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవయ్య బ్యాగులను పంపిణీ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ఉపాధ్యాయ సంఘాల అందరూ సమిష్టి క ృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామంలో చింతలచెరువు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బరాయుడు, మహబూబ్ బాషా, కాత్యాయని, శివలక్ష్మి శ్రీనివాసులు, సుధాకర్ గుప్తా, డి నారాయణమూర్తి, రవి ప్రకాష్ రెడ్డి ,హరినాథ్ రెడ్డి, రత్నకుమారి, రెహనా, కౌసర్ బేగం, దిల్షాద్ బేగం, సుధా కుమారి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.2 కోట్లు




**గుత్తి జనవరి 2 ప్రజా జ్యోతి న్యూస్ :** వేసవిలో తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ నుంచి రూ.2 కోట్ల నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. ఈ నిధులతో పైపైన్లు, బోర్లు, ట్యాంకుల ఏర్పాటుకు త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.

# బీజేపీ మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలిగా కందుల హేమలత



**గుత్తి జనవరి 2:- ప్రజా జ్యోతి న్యూస్ :** గుత్తి మున్సిపాలిటీ బీజేపీ మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలుగా కందుల హేమలత నియామకమయ్యారు. శుక్రవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు వెంకప్ప ఈ విషయాన్ని మీడియాకు వెల్లడిస్తూ, ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భేగా హేమలత మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి తన శాయశక్తులా క ృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం పార్టీ నాయకులు ఆమెను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

**కార్యక్రమంలో పాల్గొన్నజాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు.**



**జనవరి 2 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):**కొడవలూరు మండలం రాజుపాలెంలో పర్యటించి రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు నుండి ప్రారంభించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణి కార్యక్రమములో భాగంగా ప్రభుత్వ గుర్తుతో ముద్రించబడిన నూతన పట్టా దారు పాస్ పుస్తకాలను రైతులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పాత పట్టాదారు పాసు పుస్తకాల స్థానంలో కొత్త పుస్తకాలు రైతులుకు అందచేయాలని సిబ్బందికి సూచించారు. రైతుల వద్దనుండి విధిగా పాత పుస్తకాలను తీసుకొని వాటి స్థానములో కొత్తవి అందచేయాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణిలో పలువురు రైతులు లేవనెత్తిన రెవెన్యూ సమస్యలను సావదానంగా విని వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమములో కొడవలూరు మండల రెవిన్యూ అధికారి సుస్మితా రెడ్డి, కార్యాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టాదారు పాస్ బుక్ లను అందజేస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 02 :** ఆళ్లగడ్డ మండలం అహోబిలం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ రి సర్వే ప్రాజెక్టు నూతన పట్టాదారు పాసు బుక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొనడం జరిగింది. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ఎక్కడపడితే అక్కడ పబ్లిసిటీ పిచ్చితో గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పబ్లిసిటీ కోసం పాసుబుక్కుల పైన సర్వే రాళ్లపై ఎక్కడపడితే అక్కడ పబ్లిసిటీ పిచ్చితో ప్రజాధనాన్ని వృధా చేశారని కానీ ప్రస్తుతం మన ప్రభుత్వం అలా కాదని ప్రజలకు ఉపయోగపడే విధంగా మన సీఎం చంద్రబాబు నాయుడు , పాసుబుక్కులపై ఎవరి ఫోటోలు లేకుండా రాజముద్రతో పాస్ బుక్కులు ఈరోజు పంపిణీ చేయడం జరిగిందని, చంద్రబాబు నాయుడు గారు ప్రజాధనాన్ని వ ృధా చేయరు అని ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తారని భూమా అఖిలప్రియ తెలిపారు.అహోబిలంలో ఇందిరమ్మ కాలనిలో త్రాగునీటి సమస్య ఉందని ప్రజలు తెలియజేయడం జరిగింది వెంటనే అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించాలని , అలాగే అహోబిలంలో సీసీ రోడ్లు డ్రైనేజ్ కాలువలు నీటి సమస్య ఎక్కడా లేకుండా 100% చేసి చూపిస్తానని భూమా అఖిలప్రియ ప్రజలకు హామీ ఇచ్చారు.అహోబిలంలో గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి లాడ్జిలు ఇల్లు కట్టుకోవడం జరిగిందని, ఎవరైతే ప్రభుత్వ స్థలాలను కబ్జా చేశారో వారికి ఆర్డిఓ గారితో నోటీసులు ఇప్పించి కాళీ చేపించడం జరుగుతుందని ఇల్లు లేని పేద ప్రజలకు ఆ స్థలాలు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే భూమ అఖిలప్రియ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోండి

**- సంపూర్ణఆరోగ్యవంతులుకండి**

**మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి**



**బద్వేల్ జనవరి 2 (ప్రజా జ్యోతి న్యూస్)...** మంచి ఆహార అలవాట్లను కలిగి సంపూర? ఆరోగ్యవంతులు కావాలని, మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి అన్నా రు. గోపవరం మండలంలో దళితవాడ మరియు జిల్లా పరి షత్ స్కూలులో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బంది ఫీవర్, లార్వా, ఇంటింటి సర్వే నిర్వహించి, ప్రజ లకు మెరుగైన ఆహారం ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పాఠశాలలో హ్యాండ్ వాష్, శుభ్రత పై తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివ రించడం జరిగింది. నరసింహారెడ్డి మాట్లాడుతూ, మన ఇంటి పరిసరాలను మనమే శుభ్రత పెట్టుకోవాలన్నారు. దోమల ద్వారా వివిధ రకమైన జ్వరాలు వస్తున్నాయ్ అన్నారు. లార్వాను పూర్తిగా అంతం చేయడం వల్లనే దోమల నివారణ సాధ్య మవుతుందన్నారు. భవిష్యత్తులో దోమ పుట్టకూడదు, కుట్టకూడదు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే వైద్యం చేయించు కోవాలన్నారు. అందుకు తగ్గట్లుగా మందులు సమ ృద్ధిగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమ ంలో హెల్త్ అసిస్టెంట్ మహమ్మద్ ఖాసిం, ప్రధానోపాధ్యాయులు రమణయ్య, వైద్య సిబ్బంది గౌసియా, ఆశాలు, అంగన్వాడీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ఆనం,బీద రవించద్రలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మన్నేటి వెంకటరెడ్డి..





**ఉదయగిరి జనవరి 2 (ప్రజా జ్యోతి న్యూస్ ) ...**ఉదయగిరి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకట రెడ్డి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నెల్లూరు జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర కు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి లకు నెల్లూరులోని తమ స్వగ ృహాలలో వారిని కలిసి పూల మాలలు వేసి పుష్పగుచ్చాలతో ఘనంగా వారిని సత్కరించి టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మట్ల రామయ్య, మట్ల లక్ష్మయ్య ,మట్ల వెంకటేష్, నారాయణరెడ్డి ,గంగాధర్ , మధు,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి, ఎమ్మెల్యే అనే అయిదు అక్షరాలు ప్రజాసేవకే అంకితం

- సమాజ సేవ కోసమే విపిఆర్ ఫౌండేషన్ స్థాపించాం.
- 2017 లో విపిఆర్ అమ ృత ధార పేరిట ఉదయగిరి ప్రాంతంలో తొలి ఆర్ ఒ ప్రాంభించాం.
- జిల్లా వ్యాప్తంగా 190 వాటర్ ప్లాంట్లు పెట్టి ప్రజల దాహార్తి తీరుస్తునాం.
- విపిఆర్ నేత్ర ద్వారా వరికుంటపాడు, ఉదయగిరి మండలాలలో ద ృష్టి లోపం వున్న 7 వేల మందికి కంటి అద్దాలు ఇచ్చాం.
- విపిఆర్ నేత్ర సెకండ్ ఫేస్ కోవూరు నియోజకవర్గం నుంచి ప్రారంభిస్తాం.
- నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 11 వందల మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ళు అందచేశాం.
- అనుభవజ్ఞులైన బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి నాయకత్వంలో టిడిపి బలోపేతం అవుతుంది.
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రైతుల పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇళ్ల వద్దకే చేరుస్తామన్న ఎన్నికల నాటి హామి ఆచరణలో అమలు చేస్తున్నాం.
- ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.



**కోవూరు జనవరి 2 ప్రజా జ్యోతి :** ప్రజాసేవ చేసేందుకు రాజకీయాలలోకి వచ్చామన్నారు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి . కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎమ్మెల్సి మరియు జిల్లా టిడిపి అధ్యక్షులు బీద రవిచంద్ర తో కలిసి విడవలూరు మండలం రామతీర్థం గ్రామంలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఆర్ ఒ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపి వేమిరెడ్డి కి స్థానిక టిడిపి మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. బాణా సంచా కాలుస్తూ మేళ తాళాలతో ఉరేగింపుగా ఎదిరేగి ఆహ్వానం పలికారు. వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎమ్మెల్సి మరియు జిల్లా టిడిపి అధ్యక్షులు బీద రవిచంద్ర తో కలిసి ఆయన రైతులకు పట్టాదార్ పాస్ బుక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తన ఎంపి పదవికున్న రెండు అక్షరాలు ఎమ్మెల్యేగా తన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పదవికి వున్న మూడు అక్షరాలు కలిపి ఎంపి, ఎమ్మెల్యే అనే అయిదు అక్షరాలు ప్రజాసేవకే అంకితమన్నారు. సమాజ సేవ కోసమే విపిఆర్ ఫౌండేషన్ స్థాపించామన్నారు. 2017 లో విపిఆర్ అమ ృత ధార పేరిట ఉదయగిరి ప్రాంతంలో తొలి ఆర్ ఒ ప్రాంభించామని జిల్లా వ్యాప్తంగా 190 వాటర్ ప్లాంట్లు పెట్టి ప్రజల దాహార్తి తీరుస్తున్నామన్నారు. అత్యాధునిక వైద్య సదుపాయాలున్న ప్రత్యేక బస్సు సుశిక్షితులైన కంటి వైద్యుల బ ృందంతో ఉదయగిరి ప్రాంతంలోని వరికుంటపాడు మండలంలో విపిఆర్ నేత్ర అనే కంటి వైద్యానికి సంబంధించిన ప్రజాహిత కార్యక్రమాన్ని ప్రారంభించామ న్నారు. కంటి సమస్యలు వున్న వారిని డాక్టర్లు పరీక్షించి ద ృష్టి లోపం ఉంటే అక్కడికక్కడే కంటి అద్దాలు తయారు చేసే వ్యవస్థ బస్సులో ఉందన్నారు. విపిఆర్ నేత్ర ద్వారా వరికుంటపాడు, ఉదయగిరి మండలాలలో గ్రామ గ్రామాలకు వెళ్లి 12 వేలకు పైగా ద ృష్టి లోపం వున్న వారిని పరీక్షించి 7 వేల మందికి కంటి అద్దాలు ఇచ్చామన్నారు. విపిఆర్ నేత్రకు సంబంధించి మరో బస్సు రెడీ అవుతుందని మరో రెండు నెలల్లో విపిఆర్ నేత్ర నియోజకవర్గం లోని నుంచే ప్రారంభిస్తామన్నారు. దివ్యాంగుల విన్నపం మేరకే ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ళ కార్యక్రమాన్ని మొదలు పెట్టినట్టు ఎంపీ వేమిరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటి వరకు నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 11 వందల మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ళు అందచేశామన్నారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు ఉపయోగ పడుతున్నాయన్నారు. అనుభవజ్ఞులైన బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి నాయకత్వంలో టిడిపి బలోపేతం అవుతుంది. నాయకుల మధ్య చిన్న చిన్న విభేదాలుంటే పరిష్కరించుకొని అందరు ఐకమత్యంగా వుండాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సూచించారు.చంద్రబాబు రైతు బాంధవుడు అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయడమే కాకుండా వాటి నిర్వహణ కూడా విపిఆర్ ఫౌండేషనే చూస్తుందనన్నారు. 2017 లో ఉదయగిరి లో ప్రారంభించిన వాటర్ ప్లాంట్ నేటికీ కొనసాగుతుందన్నారు. మానవ సేవే మాధవ సేవ అన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన క్యాన్సర్ స్క్రీనింగ్, ట్రై సైకిళ్ళ పంపిణి వేమిరెడ్డి దంపతుల సేవా ద ృక్పధాన్ని ఎమ్మెల్సీ మరియు టిడిపి అధ్యక్షులు బీదా రవిచంద్ర అభినందించారు. విపిఆర్ ఫౌండేషన్ పేదల పాలిట పెన్నిధిగా ఎమ్మెల్సీ రవి చంద్ర అభివరి?ంచారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రజా ప్రతినిధులుగా ప్రజలతో మమేకమై చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. వేమిరెడ్డి దంపతుల సారధ్యంలో నెల్లూరు పార్లమెంటరీ నియోజకవర్గం మరియు కోవూరు నియోజకవర్గం అభివ ృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, కోవూరు టిడిపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి టీడీపీ సీనియర్ నాయకులు. ఇంత మల్లారెడ్డి బెజవాడ వంశీక ృషా?రెడ్డి, , పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు టిడిపి యూనిట్, క్లస్టర్ మరియు బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

## జిల్లాలో పెండింగ్ లోవున్న ఆర్ఓబి పనులపై దృష్టి సారించాలి..!!

**పట్టదారు పుస్తకాల పంపిణీ పక్కగా నిర్వహించాలి.**

**- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**





**జనవరి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** జిల్లాలో ఇప్పటివరకూ జిల్లాలో పెండింగ్ కో ఉన్న అన్ని రకాల ఆర్.ఓ.బీ(రోడ్ ఓవర్ బ్రిడ్జి) పనులపై ద ృష్టి సారించి అందులో భాగంగా చేపట్టే అన్ని రకాల పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి ప్రధానంగా రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులతో పాటు.. ఆరోగ్యం (ప్రభుత్వ ఆసుపత్రుల సేవలు - ఎండోమెంట్స్ (దేవాలయాల వద్ద సౌకర్యాలు),రెవెన్యూ (ఎఫ్ - లైన్ సర్వే), వ్యవసాయం (యూరియా లభ్యత), వరి సేకరణ,వాహన పోర్టల్ సేవలు, రవాణా శాఖ, సారథి పోర్టల్ సేవలు,ఫైర్ - ఎన్. ఓ.సి తదితర అంశాలపై సంబందిత కార్యదర్శులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షా చేశారు. ప్రధానంగా జనవరి 2 నుండి 9 వరకు ప్రభుత్వ రాజ ముద్ర, క్యు ఆర్ తో కూడిన పట్టదారు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధుల తో కలసి పక్కగా నిర్వహించాలనీ కలెక్టర్లకు ఆయన సూచించారు.గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే వచ్చే నెల 10 లోపల పూర్తి చేసేలా చూడాలని,అలాగే డాక్యుమెంట్స్ అప్లోడ్ పై కలెక్టర్లు ద ృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తో పాటు రాజంపేట సబ్ కలెక్టర్ భావన, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు హాజరయ్యారు. సిఎస్ వీసీ ముగిసిన అనంతరం సంబందిత అధికారుల తో కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. ప్రధానంగా రైల్వే మార్గాల పరిధిలో నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బి శాఖల ఆధ్వర్యంలో ఇప్పటికే ఆమోదం తెలిపిన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు సంబంధించిన భూసేకరణ పనులు, పర్యావరణ అమతులు తదితర ప్రక్రియలపై ప్రత్యేక ద ృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఏడాది లోపు పూర్త య్యేలా చర్యలు చేపట్టాలన్నారు. అందుకు సంబంధించి ఆర్ అండ్ బి ఉన్నతాధికారులు సంబందిత రైల్వే అధికారులను సమన్వయం చేసుకుని తరచు సమీక్ష చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రాజ ముద్ర,క్యు ఆర్ కోడ్ తో కూడిన పట్టదారు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పక్కాగా నిర్వహించాలన్నారు.యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో ఇంకా మ్యాపింగ్ చేయని ఫ్యామిలీ లను త్వరితగతిన మ్యాపింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే రెవెన్యూ అంశాల పై వచ్చే ప్రజాస్పందనలపై, నోటీసులు పై తహశీల్దార్లు, విఆర్వోలు బాధ్యత వహించేలా చూడాలన్నారు. అలాగే పారదర్శకంగా పిజిఆర్ఎస్ అమలు, రవాణా వ్యవస్థలో ప్రయాణీకులకు సంత ృప్తికరమైన సేవలు అందించడం తదితర అంశాలపై ప్రత్యేక ద ృష్టి సారించాలని సూచించారు. ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన సదుపాయాలు, మాధకద్రవ్యాల నిరోధం, గ్రామవార్డు సచివాలయాల్లో సేవల మెరుగు.. తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివ ృద్ధి కార్యక్రమాల అమలుపై క్రమం తప్పకుండా మీటింగ్స్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు చంద్ర మోహన్, సాయి శ్రీ,జాన్ ఐర్విన్,చెన్నయ్య ,సీపీవో హాజరతయ్య, సంబందిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జెన్‌కో చీఫ్ ఇంజనీర్ రాజారావుతో యూనియన్ నాయకుల భేటీ





**2026లో లోయర్ సీలేరు ప్రాజెక్టులో రెండు యూనిట్లు ప్రారంభం లక్ష్యం**

**మోతుగూడెం,జనవరి 02 (ప్రజాజ్యోతి):** 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఏ.పి.ఈ.ఈ.యు 1104 యూనియన్ నాయకులు సీలేరు కాంప్లెక్స్‌లో ఏపీ జెన్‌కో చీఫ్ ఇంజనీర్ కే. రాజారావుని, సూపరింటెండింగ్ ఇంజనీర్ డి. చిన కామేశ్వర రావుని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా చీఫ్ ఇంజనీర్ కే. రాజారావు మాట్లాడుతూ, 2026 సంవత్సరంలో లోయర్ సీలేరు ప్రాజె క్టులో రెండు యూనిట్లు ప్రారంభించాలనే లక్ష్యంతో అధికా రులు, ఉద్యోగులు, కార్మికులు అందరూ సమన్వయంతో కష్టప డి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల న్యాయమైన అన్ని సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం సానుకూలంగా వ్యవహరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. కొత్త సంవత్సరం సీలేరు ప్రాజెక్టు అభివృద్ధికి మరింత ఉత్సాహాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఈఈయూ 1104 యూనియన్ సీలేరు కాంప్లెక్స్ రీజినల్ సెక్రటరీ కిరణ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు దారబాబు, బ్రాంచ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, బ్రాంచ్ సెక్రటరీ మల్లిఖార్జునతో పాటు ఇతర యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉన్నత భవిష్యత్తే కూటమి ప్రభుత్వ ధ్యేయం





**- రూ. 37 లక్షలతో కంప్యూటర్ ల్యాబ్ , సైన్స్ ల్యాబ్ ప్రారంభం**

**- ప్రారంభోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ,రాష్ట్ర పి.యూ.సి కూన రవికుమార్**

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**గ్రామీణ ప్రాంతాల్లో బాలికల విద్యా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలం లోలుగు గ్రామంలో కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం ఆవరణంలో కంప్యూటర్ రూమ్ మరియు సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలో వినూత్న మైన మార్పులకు శ్రీకారం చుడుతూ కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను మారుస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని డిజిటల్ నైపుణ్యాలు , శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా అధిక ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. నేటి ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం , శాస్త్రీయ అవగాహనతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల స్థాయి నుండే కంప్యూటర్ విద్యను బలోపేతం చేస్తూ ,ప్రయోగాత్మక విజ్ఞాన శాస్త్ర బోధనకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,పి. ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు కూన వెంకట సత్యన్నారాయణ ,టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,పి. ఎ.సి.ఎస్ చైర్మెన్ వండాన మురళీ ,,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, లోలుగు కామరాజు , బొడ్డేపల్లి మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి సత్యం , కంబాపు శ్రీనివాస రావు,కేజీబీవి ప్రిన్సిపాల్ సీపాన లలిత కుమారి , సిబ్బంది , విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల గోడ పత్రికలను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి.

**హెల్మెట్ ధరించండి... సురక్షితంగా ప్రయాణించండి!**



**జనవరి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** రహదారి భద్రత పై అవగాహన కల్పించడం, ప్రమాదాలు తగ్గించడం, హెల్మెట్, సీటు బెల్ట్ వంటి నిబంధనలను పాటించేలా ప్రోత్సహించడం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి జిల్లా సచివాలయం లోని బోర్డు రూమ్ నందు రవాణా శాఖ ఆధ్వర్యం లో 2026 జనవరి 1 నుండి జనవరి 31 వరకు నిర్వహించనున్న 37 వ జాతీయ రహదారి భద్రత మహోత్సవాలకుసంబంధించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రవాణా శాఖ ద్వారా 37 వ జాతీయ రహదారి భద్రతా మహోత్సవాలను రోడ్డు ప్రమాదాల నివారణ పై మరియు హెల్మెట్ దారణపై అవగాహన కల్పించేందుకు నిర్వహించడంజరుగుతున్నదన్నారు.నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు 30 శాతం దాకా చనిపోతున్నారని అంచనా కలదని,జిల్లా వ్యాప్తంగా 2020సంవత్సరం లో మొత్తం1175 ప్రమాదాలు జరిగి 457 మంది చనిపోగా అందులో కేవలం ద్విచక్ర వాహనాల ద్వారా 359 ప్రమాదాలు జరిగి 176 మంది చనిపోవడం జరిగిందని అందులో హెల్మెట్ ధరించిన వారే అధిక శాతం అని, హెల్మెట్ పెట్టుకుంటే ఏదైనా ప్రమాదం జరిగినా కూడా తలకు గాయం కాకుండా తద్వారా మరణించకుండా బయట పడవచ్చునని కాబట్టి వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు.సుప్రీంకోర్టు కూడా ద్విచక్రవాహనదారులందరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించే విధంగా చట్టాన్ని అమలు చేయాలని అన్ని రాష్ట్రాలను ఆదేశించడం జరిగిందన్నారు.జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పక్కా ప్రణాళిక తో జిల్లాలో నిర్వహించాలని రవాణాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన,జిల్లా ఇన్చార్జి జేసి మరియు డిఆర్ఓ విశ్వేశ్వర్ నాయుడు,జిల్లా రవాణా శాఖ అధికారి వీర్రాజు, ఎంబీఏలు విజయభాస్కర్ ప్రసాద్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**టోకూరు పంచాయతీ కేంద్రంలో చిన్న జీయర్ స్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన జడ్పిటిసి గంగరాజు. సర్పంచ్ మొసియా.**



**అనంతగిరి మండలం. రెండు 2.ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మం డలం. టొకూరు పంచాయతీ కేంద్రా నికి శుక్రవారం రోజు పేద గిరిజనులకు చలి రగ్గులు పంపిణీ నిమిత్తం విచ్చేసిన చిన్న జీయర్ స్వామిని అనంతగిరి మండల జడ్పి.టి.సి గంగరాజు. టొకూరు సర్పంచ్ మోసియా మర్యాదపూర్వకంగా ఆహ్వానించి కలిసి మండలంలో అనేకమంది పేద ప్రజలుఉన్నారని మీ సహాయక సహకారాలు అందించాలని గౌరవప్రదంగా కోరారు.

## పేదల ఆరోగ్యమే లక్ష్యం.. రేషన్‌లో ఇకపై గోధుమ పిండి కూడా! - ఎమ్మెల్యే మాధవి



**జనవరి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం మరియు ఆరోగ్యం కోసం మరో కీలక నిర?యం తీసుకుంది. ఇప్పటివరకు రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న బియ్యం, చక్కెర, రాగులు, జొన్నలతో పాటు జనవరి 2026 నుండి అదనంగా 'పోషక విలువలు కలిగిన గోధుమ పిండిని' కూడా పంపిణీ చేయాలని నిర?యించింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు కడప నగరంలోని రామాంజనేయపురం, పక్కిరపల్లి, గౌస్ నగర్ ప్రాంతాల్లోని రేషన్ షాపుల వద్ద ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డప్పగారి మాధవి గోధుమ పిండి పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర?గా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ నిర?యం తీసుకుందని, ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రీ సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
- పారదర్శక పాలనలో భూ సంస్కరణలు అమలు
- ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పాస్ పుస్తకాలతో సంక్రాంతులు
- ఎమ్మెల్యే,రాష్ట్ర పి.యూ.సి కూన రవికుమార్



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**రీ సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే,రాష్ట్ర పి.యూ.సి కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండలం లోలుగు గ్రామంలో రీ%--%సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తైనసందర్భంగా ప్రభుత్వం రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆముదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ హాజరైయ్యారు. లబ్ధిదారులకు పట్టాదారు పాస్‌పుస్తకాలను అందజేశారు.ఈ సందర?గా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ, రీ--సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతుల భూముల హక్కులు స్పష్టంగా నమోదు కావడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావని తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పారదర్శక పాలనలో భాగంగా భూ సంస్కరణలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వం లో ఇచ్చిన పాస్ పుస్తకాలకు బిన్నంగా రాష్ట్ర అధికారిక రాజముద్రతో పాస్ పుస్తకాలు అందించడం వల్ల రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. గ్రామంలో రీ--సర్వే పూర్తవడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. తమ భూములకు సంబంధించి స్పష్టమైన రికార్డులు లభించడంతో రైతులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే రవికుమార్ కు క ృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల ,మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్,టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,పి. ఎ.సి.ఎస్ చైర్మెన్ వండాన మురళీ ,ఎ. ఎం.సి మాజీ ఛైర్మెన్ అన్నెపు రాము,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, లో లు గు కామరాజు , బొడ్డేపల్లి మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి సత్యం , కంబాపు శ్రీనివాస రావు,స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విపిర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ఫాంట్లు ప్రారంభించిన వేమిరెడ్డి దంపతులు.



**విడవలూరు జనవరి 2 ప్రజా జ్యోతి ..** కోవూరు నియోజకవర్గంలో త్వరలో విపిర్ నేత్ర వాహనం సేవలు అందనున్నాయని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం విడవలూరు మండలం రామతీర్థం గిరిజన కాలనీలో వి పిఆర్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర తో కలసి ప్రారభించారు. అనంతరం ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు పంపిణి చేశారు. అనంతరరం ఎంపీ మాట్లాడుతూ రాజకీయాల్లోకి రాకముందే ప్రజాసేవ పారంభించానని, రాజకీయాల్లో కి వచ్చినా వాటిని కొనసాగిస్తున్నామన్నారు. ఉదయగిరిలో త్రాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతుంటే విపిర్ ఫౌండేషన్ ద్వారా వాటర్ ఫ్లాంట్ ప్రారంభించా మని అవి ఇప్పటికి 171కి పైగా ఏర్పాటు చేశామన్నారు. అలాగే వీపీర్ నేత్ర ద్వారా ఉచిత కంటి వైద్య పరీక్షలు చేసేందుకు శ్రీకారం చుట్టామన్నారు.మొదటగా ఉదయగిరి లో ప్రారంభించి వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. త్వరలో మరో విపిర్ నేత్ర వాహనం కోవూరు నియోజకవర్గంకు ఏర్పాటుచేస్తున్నామన్నారు. రెండు నెలల్లో వాహనం అందుబాటులో కి తెస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చామన్నారు. విపిర్ ట్రస్ట్ ద్వారా ఎంపీ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ న్నామన్నారు.చంద్రబాబు ఇచ్చిన ప్రతీ హామీ నేరవేరుస్తూ న్నరన్నారు. అందులో భాగంగా ల్యాండ్ ఆక్ట్ రద్దు చేశామన్నారు. అదేవిధంగా నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. విడవలూరు మండలంలో 9వ తేదీ వరకు అందజేస్తా మన్నారు మండలం మొత్తం మీద 4223 మందికి ఈ పాస్ పుస్తకాలు మంజూరయ్యాయి అన్నారు.

# అగ్నిప్రమాద బాధితుడికి ఎస్సై రామకృష్ణ ఆపన్నహస్తం



**కూనవరం,జనవరి 02 (ప్రజాజ్యోతి)** ... శాంతిభద్రతల పరిరక్షణలో లాఠీ పట్టి గంభీ ంగా కనిపించే ఆ చేతులే. .ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలోనూ ముందుంటాయని కూనవరం ఎస్సై బి.రామకృష్ణ నిరూపించారు.కేవలం విధి నిర్వహణకే పరిమితం కాకుం డా, సమాజం పట్ల తనకున్న సామాజిక బాధ్యతను చాటుకుని అందరి ప్రశంసలు అందు కుంటున్నారు.వివరాల్లోకి వెళ్తే..ఇటీవల కూనవరంకు చెందిన వేములపల్లి రామారావు అనే వ్యక్తి నివాసం అగ్నిప్రమాదానికి గురైంది.ఒక్క క్షణంలోనే కళ్లముందే ఇల్లు కాలి బూడి దవ్వడంతో,ఆ కుటుంబం సర్వం కోల్పోయి వీధిన పడింది. తినడానికి తిండి, ఉండటానికి నీడ లేక దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబం గురించి తెలుసుకున్న ఎస్సై రామక ృష? వెంటనే స్పందించారు.బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి,వారికి ధైర్యం చెప్పారు. కేవలం మాటలతో సరిపెట్టకుండా,తన ఉదారతను చాటుకుంటూ తక్షణ సహాయంగా రూ. 5,000 నగదును బాధితుడు రామారావుకు అందజేశారు. అధికారులు కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాకుండా, కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవాలని ఆయన ఈ సందర?గా పేర్కొన్నారు."కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలోనే నిజమైన త ృప్తి ఉంటుంది. రామారావు కుటుంబం కోలుకోవడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం చేయాలని కోరారు."పోలీసు అంటే కఠినత్వం మాత్రమే కాదు, కనికరం కూడా ఉంటుందని నిరూపించిన ఎస్సై రామక ృష? తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్టైల్ యూనియన్ షాపింగ్ మాల్ ప్రారంభించిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి రెడ్డి



**జనవరి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ ...** కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "స్టైల్ యూనియన్" షాపింగ్ మాల్‌ను ఈరోజు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి మరియు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కడప నగరం వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతుండటం సంతోషకరమని, నూతన వస్త్ర ప్రపంచం నగర ప్రజలకు అందుబాటులోకి రావడం శుభపరిణామమని తెలిపారు. మాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపి, వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# ARS రతన్ టాటా ఫౌండేషన్ పేదలకు దుప్పట్లు పంపిణీ




**గోపవరం జనవరి 2 (ప్రజా జ్యోతి న్యూస్):** 2026 జనవరి రెండవ తేదీ శుక్రవారం బద్వేల్ పట్టణంలోని ఫాతిమా మసీదు కాంప్లెక్స్ నందు ఏ ఆర్ ఎస్ రతన్ టాటా ఫౌండేషన్ వారు నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి బద్వేల్ గురుమూర్తి మాట్లాడుతూ అమెరికాలో వున్న తన అల్లుడు రవీంద్ర ప్రసాద్,కుమార్తె అరుణ,మనుమరాలు సంహిత వారి ఆర్థిక సహకారం తో చలికాలంలో నిరుపేదలు ఎక్కడున్నా గుర్తించి వారి అవసరార్థమై దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేయడం అద ృష్టంగా భావిస్తున్నామని,ప్రతి ఒక్కరూ సమాజంలోని పేదలకు రతన్ టాటాను ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ అధ్యక్షులు ఎస్.ఎ సత్తార్ మరియు ఆడిటర్ అల్లబకాష్ మరియు మదీన స్వీట్ షాప్ నాగూర్ భాష,ప్రభాస్ మరియు కరిముల్లా తదితరులు పాల్గొని ఫౌండేషన్ వారిని అభినందించారు.

## గుంతకల్లు డిఎస్పి మరియు సిఐ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసిన మేస్త్రి దొడ్డప్ప



**గుంతకల్లు జనవరి 2 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని డిఎస్పీ కార్యాలయం నందు మేస్త్రి దొడ్డప్ప ఆధ్వర్యంలో గుంతకల్లు డిఎస్పి ఆముదాల శ్రీనివాస్ కి మరియు గుంతకల్లు వన్ టౌన్ సిఐ మనోహర్ కు,రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్ కి మేస్త్రి దొడ్డప్ప గజమాలతో సత్కరించి అనంతరం కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయ డం జరిగింది.ఈ సందరరేగా డిఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడడానికి అహర్నిశలు క ృషి చేస్తామని, ప్రజలందరూ సుఖసంతోషా లతో జీవనం గడపాలని పేర్కొన్నారు.

## రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన - తహసీల్దార్ సంజీవ రెడ్డి



**దువ్వూరు, జనవరి 02 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో శుక్రవారం తహసీల్దార్ సంజీవ రెడ్డి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. జనవరి 2 నుంచి 9వ తేదీ వరకు ఈ పంపిణీ కొనసాగుతుందని, దువ్వూరు మండలం లో మొత్తం 3062 వేల రైతు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణా రెడ్డి, గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, వీఆర్వో ఫజల్ అలీ మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## నూతన ఎస్సై జయప్ప ను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 02 :** రుద్రవరం మండలం నూతన ఎస్సై జయప్ప ను ఎమ్మార్పీఎస్ నాయకులు సన్మానించారు. గురువారం రాత్రి స్థానిక పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఎస్సై జయప్పను శాలువ పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాలూకా మహిళా అధ్యక్షురాలు మల్లెల లక్ష్మీదేవి, ఎమ్మార్పీఎస్ నాయకులు నరసాపురం నరసింహుడు, ఓబులేసు, తదితరులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుంతకల్లు రూరల్ సి ఐ, ఎస్ఐకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**గుంతకల్లు జనవరి 2 (ప్రజా జ్యోతి):** శుక్రవారం ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు హరి గోపాల్ మాదిగ ఆధ్వర్యంలో గుంతకల్లు రూరల్ సిఐ మరియు కసాపురం ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాం క్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాయదుర్గం నియోజకవర్గం కో కన్వీనర్ ఓ.జీ.సవరప్ప మాదిగ, ఎం ఎస్ పి గుంతకల్లు మండల అధ్యక్షుడు బాలాంజనేయ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎం.రాజు మాదిగ, మండల ప్రచార కార్యదర్శి మంజునాథ్ మాదిగ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, బుడగ జంగం మరియు ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన ఇల్లు.



**డోన్ ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో శుక్రవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో హ ృదయ విచారక ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వలస కూలి సుంకులమ్మ నివాసంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగి క్షణాల్లోనే మంటలు చెలరేగి ఇల్లు పూర్తి గా దగ్ధం అయింది. సుంకులమ్మ కుమారుడు, కోడలు గుంటూరు కి వలస వెళ్లి జీవనం సాగిస్తుండేవారు. ఏప్రిల్ నెలలో జరిగే గ్రామ దేవర ఉండడం వలన వలస వెళ్లి వ్యాపారం చేయాలని ఆలోచనతో తిరిగి గ్రామానికి వచ్చారు. కష్టపడి సంపాదించుకున్న ఆస్తి కళ్ళముందే బూడిద కావడంతో బాధితులు కన్నీటి పర్వత అయ్యారు. అనుకోకుండా షార్ట్ సర్క్యూట్ జరిగి మొత్తం బూడిదయింది. మూడు తులాల బంగారం, రెండు లక్షల నగదు, బాండ్ పేపర్లు, మొత్తము అగ్నికి ఆహుతి అయింది. విషాదం లో వలస కూలీ కుటుంబం. ప్రభుత్వం స్పందించి తమకు నష్టపరిహారం అందించాలని వారు కన్నీటి పర్వంతో వేడుకున్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఏ.బీ బర్ధన్ పదవ వర్ధంతి సందర్బంగా ఘన నివాళులు



**గోపవరం జనవరి 2 (ప్రజా జ్యోతి న్యూస్):** జీవితకాలం నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటాలు చేసిన పోరాట యోధుడు కామ్రేడ్ ఏ బి బర్ధన్నేటితరం యువతకు సూర్తి ప్రదాతభారత కమ్యూనిస్టు ( పార్టీ సిపిఐ) జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఏ బి బర్ధన్ మరణించి నేటికి పది సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో గోపవరం మండలంలోని పి పి కుంట వద్ద ఉన్న ఏపీ బర్దన్ నగర్ నందు పార్టీ నాయకులు ఆయనచిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా కాలనీ కన్వీనర్. వి రమణ మాట్లాడుతూ ఏ బీ బర్ధన్ గారు చిన్నతనం నుండే సామాజిక భావాలతో ఉండేవారిని ఆయన నాగపూర్ పట్టణంలో 1924 జన్మించినారని కార్మిక ఉద్యమాలకు నిలయమైన ఆ ప్రాంతంలో జన్మించి చిన్నప్పుడే స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో పాల్గొన్నారు 1944లో కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితుడై ఆయన నాయకత్వంలో కార్మిక ఉద్యమాలు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ సామ్రాజ్యవాధానికి కార్పొరేట్ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించారని, చట్టసభలలో రాజ్యసభ సభ్యుడిగా ఉంటూ ఆయన వాగ్దాటితో ప్రభుత్వాలపై ఎప్పటికప్పుడు గొంతుకై ప్రశ్నించే వారిని తర్కంతో వాదించే ఒక గొప్ప మేధావి అని ఈ దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం పునరేకీకరణ జరిగి ఐక్యం కావాలని చివరి వరకు ఆశించిన నాయకుడని తాను చివరాఖరికి చనిపోయే వరకు నమ్మిన సిద్ధార్ధ కోసం నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన ఏకైక వ్యక్తి ఏబీ బర్ధన్ నేటి యువ తరానికి ఆయన జీవితం ఆదర్శప్రాయమని తెలిపారు ఆయ న పేరుతో ఉన్న ఈ కాలనీలో అన్ని మౌలిక సౌకర్యాలు ఇంటి పట్టాలు ఇచ్చేంతవరకు అవిశ్రాంత పోరాటం చేద్దామని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి వెంకటయ్య సహాయ కార్యదర్శి ఓబులేసు కమిటీ సభ్యులు ఓబులమ్మ సుప్రజా లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నెలరోజులు పాటు నెల్లూరు రూరల్ శాసనసభ సభ్యులు కోటంరెడ్డి నెల్లూరుకు దూరం

**అనారోగ్య సమస్యతో కేరళకు పయనం.**

**బాధ్యతలన్ని కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పైన.**

**ఈనెల 5 న కొట్టికల్ కు బయలుదేరనున్న ఎమ్మెల్యే.**

**ఇప్పటికే కార్యాలయ సిబ్బందికి సూచనలు.**



**జనవరి 02 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** ప్రతి నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పనిచేసే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నెలరోజులు పాటు నెల్లూరుకు దూరంగా ఉండడన్నారు. గత కొన్ని రోజులుగా న్యూరో సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో డాక్టర్లు ఆయనకు మెరుగైన చికిత్స అవసరమని చెప్పడంతో ఆయన కేరళలోని కాలికట్ సమీపంలోని కొట్టికల్ కు కాలు నరాలకు సంబంధించి ఆయుర్వేద చికిత్స కోసం వెళ్ళనున్నారు.ఈనెల 5వ తేదీన పొట్టే పాలెం బ్రిడ్జి శంఖుస్థాపన ప్రతిష్టాత్మకంగా ఉండడంతో ఆ కార్యక్రమం అనంతరం ఆయన కేరళకు నేరుగా వెళ్ళనున్నారు. దీంతో బాధ్యతలన్నీ తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి అప్పగించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివ ృద్ధి కార్యక్రమాలకు సంప్రదించి గిరిధర్ రెడ్డికి పలు సూచనలు జారీ చేశారు. నిరంతరం ప్రజల్లోనే ఉండాలని వైద్య చికిత్స అనంతరం నెల రోజుల్లో తాను తిరిగి మళ్లీ వస్తానని తగు జాగ్రత్తలు చెప్పినట్లు విశ్వసనీయ వర్గాల కథనం.ఈ నెల రోజులు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఫోన్ లోకి కూడా అందుబాటులో ఉండరు. ఎప్పుడు ప్రజల్లో ఒకడిగా ఉదయం ఏడు గంటల నుంచి రాత్రి వరకు ఎమ్మెల్యే కార్యాలయంలో అందుబాటులో ఉండే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి తొలిసారిగా నెల రోజులు పాటు నెల్లూరు రూరల్ ప్రజలను వదిలి కేరళకి వెళ్లనున్నడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

## రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్

**. పోలవరం ఆర్ %ఆర్ పునరావాస గ్రామం చీడూరులో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్.**

**.ఏజెన్సీ గిరిజన గ్రామాలలో యువత 20 టీం లు ఈ మెగా టోర్నమెంట్ లో పాల్గొంటున్నాయని అన్నారు.**

**శాప్ చైర్మన్ ఆదేశాలతో త్వరలో క్రీడా వికాస కేంద్రాలను క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువచ్చి ..**

**మంచి శిక్షణ అందించి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు క ృషి చేస్తానన్నారు.**

**.ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. విజయ్ నాయక్ ప్రతి టీం గెలుపు కోసం క ృషి చేయాలని సూచించారు.**





**జనవరి 2..(ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** పోలవరం నియోజకవర్గం పోలవరం ఆర్ %ఆర్పునరావాస గ్రామం చీడూరులో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగాస్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి ఆటల పోటీలు ప్రారంభించారు. ఈ సందరరేగా కొంతసేపు క్రీడాకారులతో మైదానంలో క్రికెట్ ఆడిన కొవ్వాసు జగదీశ్వరి టీం ప్లేయర్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపే లక్ష్యంగా ప్రతి టీము గెలుపు కోసం క ృషి చేయాలని సూచించారు. అనంతరం శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన గ్రామాలలో యువత 20 టీం లు ఈ మెగా టోర్నమెంట్ లో పాల్గొంటున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల ప్రోత్సాహానికి ఎంతగానో క ృషి చేస్తుందని అటువంటి అవకాశాలను ప్రతి క్రీడాకారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శాప్ చైర్మన్ ఆదేశాలతో త్వరలో క్రీడా వికాస కేంద్రాలను క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువచ్చి మంచి శిక్షణ అందించి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు క ృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. విజయ్ నాయక్, కోండ్రుకోట సర్పంచ్ పైదా. నాగరాజు, క్రీడాకారులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహిస్తాం!

**ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి..**

**హెల్మెట్ ధరించకపోతే రూ.వెయ్యి జరిమానా!**

**కడప ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి హెచ్చరిక!**




**జనవరి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యం హెచ్చరికలు జారీ చేస్తున్నా కొందరు వాహనదారులు అవేవీ పట్టించుకోవటం లేదు. రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం చాలా సందర్భాల్లో ప్రమాదాలకు దారితీస్తుంది. ఈ క్రమంలోనే వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ రూల్స్ పాటించని వారి విషయంలో కడప ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధమయ్యారు. ఇకపై హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతూ తనిఖీల్లో పట్టుబడితే రూ. వెయ్యి జరిమానా విధిస్తామని శుక్రవారం కడప ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి తెలిపారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలు కోల్పోయే రిస్క్ మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి అన్నారు. ఈ క్రమంలోనే నగరంలో వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి సూచించారు.

## యూరియా తిని మేకలు మృతి

**- తీవ్ర అస్వస్థత లో రెండు మేకలు**

**- తక్షణ చికిత్స అందించిన పశుసంచారక వైద్య సిబ్బంది**

**- కాపాలదారునికి తీవ్ర నష్టాన్ని మిగిల్చిన ఘటన**






**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండలం రాపాక జంక్షన్ సమీపంలో ఉన్న వ్యవసాయ పొలంలో యూరియా తినడంతో నాలుగు మేకలు తీవ్ర అస్వస్థతకు గురయ్యాయి. ఈ ఘటనలో రెండు మేకలు మ ృతి చెందగా మిగతా రెండు తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో పశుసంచారక వైద్యులు తక్షణ వైద్యం అందించగా ఒక మేక ప్రాణాలతో మిగిలింది. వివరాల్లోకి వెళ్తే వ్యవసాయ పనుల అనంతరం ఓ రైతు పొలంలో యూరియా జల్లెందుకు రోడ్డుపై యూరియా కలిపి కొంతమొత్తాన్ని రోడ్డు పై ఉంచిన క్రమంలో ,అక్కడే మేకలను మేపుతున్న అలబానా పేట గ్రామం గడి దాసు లక్ష్మణ్ కాపలదారుడు మేకలను విప్పాడు.ఆ సమయంలో మేకలు యూరియా తినడంతో ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురి అయ్యాయి. దీంతో రెండు మేకలు అక్కడిక్కడే మ ృతి చెందగా , మిగతా రెండు తీవ్ర అస్వస్థతకు గురయ్యాయి. సమాచారం అందించిన వెంటనే మండల పశుసంచారక వైద్య శాఖకు సమాచారం అందించడంతో సిబ్బంది ఘటనా స్థలానికి తక్షణ వైద్యం అందజేశారు. పశు వైద్యులు డాక్టర్ బొడ్డేపల్లి వీర వెంకట అప్పల నరసింహా రాజు చికిత్స చేయగా రెండు మేకలలో ఒకటి మ ృతి చెందగా మరొకటి ప్రాణాలతో మిగిలింది. ఈ ఘటనతో స్థానిక కాపలదారుడు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో పారవేట్ దేవలింగం దేవి , నూక శ్యామ్ తదితరులు ఉన్నారు.

# మడకశిరకు ఆర్డీవో కార్యాలయం మంజూరుపై గుడిబండలో ఘనంగా పాలాభిషేకం

**గుడిబండ, జనవరి 2 (ప్రజా జ్యోతి ) :** మడకశిర నియోజక వర్గానికి ఆర్డీవో కార్యాలయం మంజూరైన సందర్భంగా గుడిబ ండ పంచాయతీ కార్యాలయం ఎదుట శుక్రవారం తెలుగు దేశం పార్టీ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సీనియర్ టీడీపీ నాయకులు, సింగిల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా వీరశైవ లింగాయత్ సంఘం అధ్యక్షుడు దుర్గేష్, మాజీ ఆసుపత్రి కమిటీ చైర్మన్ న్యాయవాది శివకుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, ఎంపిటిసి శశిధర్, క్లస్టర్ ఇంచార్జ్ చంద్రశేఖర్ యాదవ్, ఆయకట్టు సంఘం అధ్యక్షుడు నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దనకుంటప్ప మాట్లాడుతూ, మడకశిరకు ఆర్డీవో కార్యాలయం మంజూరుకు సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని, రైతుల కష్టాలను గుర్తించి తక్షణమే కార్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. న్యాయవాది శివకుమార్ మాట్లాడుతూ, ఈ కార్యాలయం ద్వారా రైతులకు అనేక సేవలు అందుబాటులోకి వచ్చాయని, ప్రతి రైతు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, మడకశిరలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు ద్వారా రైతులకు మరింత సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కేశవరెడ్డి, ఈఓఆర్డీ నాగరాజు నాయక్, టీడీపీ నాయకులు లోకేష్, జనార్ధన్, హట్టి శ్రీనివాసులు, స్కూల్ కమిటీ చైర్మన్ సుధాకర్, ఈరన్న, బండప్ప, గౌస్ పీర్, మహిళా సంఘాల ప్రతినిధులు రుద్రాణి, జగదాంబ, బండెక్క తదితరులు పాల్గొన్నారు.




# బీసీ బాలిక సంక్షేమ హాస్టల్ లో దుప్పట్లు ,పరుపులు పంపిణీ

కార్యక్రమం ఎమ్మెల్యే చిర్రి .

.బీసీ బాలికల సంక్షేమ హాస్టల్లో వాసవి గ్రూప్ మరియు ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ కొల్లూరి సత్యనారాయణ సహకారంతో విద్యార్థినులకు అవసరమైన దుప్పట్లు, పరుపులు పంపిణీ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు .

.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన పేద, వెనుకబడిన వర్గాల బాలికలకు హాస్టల్లో సౌకర్యవంతమైన వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.

. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు తోడు సమాజంలోని దాతలు, స్వఛ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని అన్నార ఎమ్మెల్యే.

.ప్రభుత్వం బాలికల రక్షణ, విద్య, సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టంగా తెలిపారు.

.సొసైటీ అధ్యక్షులు దుగ్గిన శ్రీనివాస్.

**జనవరి..2( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ):** పోలవరం నియోజవర్గం కొయ్యలగూడెం మండల కేంద్రంలో ఉన్న బీసీ బాలికల సంక్షేమ హాస్టల్లో వాసవి గ్రూప్ మరియు ప్రముఖ వ్యాపారవేత్త కొల్లూరి సత్యనారాయణ సహకారంతో విద్యార్థినులకు అవసరమైన దుప్పట్లు, పరుపులు పంపిణీ చేసిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి మాట్లాడుతూ,బాలికల విద్యను ప్రోత్సహించడం ద్వారానే రాష్ట్రం సమగ్రంగా అభివ ృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన పేద, వెనుకబడిన వర్గాల బాలికలకు హాస్టళ్లలో సౌకర్యవంతమైన వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుపై పూర్తి ద ృష్టి పెట్టేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు తోడు సమాజంలోని దాతలు, స్వఛ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని అన్నారు. వాసవి గ్రూప్ మరియు కొల్లూరి సత్యనారాయణ విద్యార్థినుల భవిష్యత్తుపై ఉన్న చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా బాలికల విద్య, ఆరోగ్యం, సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాల్లో తాను సంపూర? సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. హాస్టల్లో చదువ ుతున్న విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదువుతూ మంచి ఉన్నత స్థానాలను సాధించి కుటుంబానికి, సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం బాలికల రక్షణ, విద్య, సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు దుగ్గిన శ్రీనివాస్, కోన కుమార్ బాబు, తహసిల్దార్ నాగరాజు, వాసవి దీపావళి ఫ్రెండ్స్ టీం సభ్యులు నల్లజర్ల అనిల్ కుమార్, కొనకళ్ళ ఉదయ్ కుమార్, ఉప్పల మోహన్ సాయి, బొమ్మ వినయ్, అద్దేపల్లి కేశవ, గుడిమెట్ల సుబ్రమణ్యం, మట్టే శ్రీను, ఉప్పల మణి, బొమ్మ సాయి, నల్లజర్ల సునీల్, గుడిమెట్ల రాంబాబు, గుడిమెట్ల నరసింహారావు, బొమ్మ వంశీ, బొమ్మ ఫణి, అద్దేపల్లి మణి తేజ, వెత్స రాజా, కొల్లూరి శివ భాస్కర్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ తెలుగు మహాసభలకు గోకర్ణపల్లి గ్రామ ఉపాధ్యాయుడికి అరుదైన అవకాశం

- ప్రముఖ గాయకులు ఘంటసాల ,ఎస్.పి.బి పాటలను పాడే అవకాశం
- ఉపాద్యాయులు సంపతి రావు ఫణిరాజు కు అందిన ఆహ్వానం
- హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపిన నేతలు , గ్రామస్తులు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు పొందూరు మండలం గోకరపల్లి గ్రామా నికి చెందిన ఉపాధ్యాయులు సంపతిరావు ఫణిరాజు కు ఆహ్వానం అందింది. ఈ నెల జనవరి 3,4,5 తేదీలలో అమరావతిలో జరిగే మూడో ప్రపంచ తెలుగు మహాసభలలో డా"ఘంటసాల ,డా" ఎస్.పి బాలసుబ్రమణ్యం పాడిన తెలుగు పాట అనే వేదికపై స్వర్గీయ డాక్టర్ ఘంటసాల - డాక్టర్ ఎస్.పి బాలసుబ్రమణ్యం పాడిన సినిమా పాటలను పాడే అరుదైన అవకాశం ఆయనకు దక్కింది. తెలుగు భాష, సాహిత్యం , సంగీతం పై ఆయనకు ఉన్న అపారమైన అభిమానం ,సాధన , ప్రతిభకు ఈ ఆహ్వానం నిదర్శనంగా నిలిచింది. ఉపాధ్యాయ వ ృత్తితో పాటు సంగీత రంగంలోనూ తన ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్న ఫణిరాజు మాస్టర్ కు ఈ అవకాశం లభించడం తో పాటు 3 వ ప్రపంచ తెలుగు మహాసభలకు ఆయన ఎంపిక కావడం పట్ల పొందూరు మండల ఎంపీపీ కిల్లి ఉషారాణి నాగేశ్వర రావు , తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,మాజీ సర్పంచ్ సీపాన వెంకట చక్రధర్ నాయుడు ,నీటి పారుదల సంఘ అధ్యక్షులు గురుగుబెల్లి రామారావు , సీపాన వెంకట రమణ , గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# ఆదర్శవంతంగా నిలిచిన కింతలి గ్రామ రైతులు

- రూ. 2 లక్షల రూపాయల సొంత నిధులతో కల్వర్టు ఏర్పాటు





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలం కింతలి గ్రామ రైతులు ఆదర్శంగా నిలిచారు. గ్రామంలో ఉన్న గడ్డ కాలువ వైపు వున్న రైతులు కాలువ అవతల వైపు కి వెళ్ళటానికి సరైన మార్గం లేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రైతులందరు కలసి తమ సొంత నిధులను సేకరించుకొని 2,00,000 రూపాయలతో అవతల వైపుకు నడిచివెళ్లే విదంగా కలవర్ట్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో కంచరానా లక్ష్మణారావు( సి.ఐ.సి.ఎఫ్), పైడిపెద్ది పాపారావు క ృషి చేశారు . ఈ రైతులను గ్రామ పెద్దలందరూ అభినందించారు.

# దాడిలో గాయపడిన హెడ్ కానిస్టేబుల్ ను పరామర్శించిన గాదిలింగేశ్వర బాబు



**గుంతకల్లు జనవరి 2 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని సమీపంలో నందు జరిగిన సైకో దాడిలో గాయపడ్డ హెడ్ కానిస్టేబుల్ మువ వర్ బాబా ని వారి స్వగ ృహానికి వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు) వెళ్లి పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, వైద్యులు సూచించిన విధంగా మందులు వాడుతూ త్వరగా కోలుకోవాలని అన్నారు.

# అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలపై టొకూరు పంచాయతీ ప్రజలకు సందేశాలు ఉంటే అడగొచ్చు.

సర్పంచ్ మోసియా వెల్లడి.

**అనంతగిరి మండలం. జనవరి 2. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. అల్లూరి జిల్లా.** అనంతగిరి మండలం. టోకు రుగ్రామపంచాయతీ పరిధి గిరిజన గ్రామాలలో సుమారు రెండు కోట్ల రూపాయలు పైబడి చేపట్టిన అభివ ృద్ధి నిర్మాణపు కార్యక్రమాలలో ఎటువంటి అవినీతి.అక్రమాలు జరిగిన సందేశాలు ఉన్న.టోకూరు గ్రామపంచాయతీ ప్రజలు ఐదవ తేదీన టోకూరు పంచాయతీ కేంద్రంలో జరుగు గ్రామ సభలో అడగొచ్చు అని పూర్తి వివరాలతో కూడిన సమాధానం సభలో అందించడానికి సిద్ధంగా ఉన్నాననిసర్పంచ్ మోసియా బహిరంగ వెల్లడించారు.

# అనారోగ్యంతో హాస్పిటల్లో కిష్ట పొందుతున్న మాజీ సర్పంచ్ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి



**గుంతకల్లు జనవరి 2 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు లైఫ్ లైన్ హాస్పిటల్ నందు గుత్తి మండలం టి. కొత్తపల్లి మాజీ సర్పంచ్ టి. ఓబన్న అనారో గ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న శుక్రవారం గుంతకల్లు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి హాస్పిటల్ కి వెళ్లి ఓబన్న ను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి డాక్టర్ జిలాన్ ని అడిగి తెలుసుకుంటూ మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఆయన వెంట వైకాపా సీనియర్ నాయకులు సోమిరెడ్డి,జయరామిరెడ్డి, యువజన విభాగం నియోజక వర్గం అధ్యక్షులు బాషీద్, మండల పోలింగ్ బూత్ అధ్యక్షులు నాగిరెడ్డి,హనిమేష్ ఉన్నారు.

# తాగునీటి కోసం రాళ్లపల్లిలో మహిళల ధర్నా

ఆరు నెలలుగా నీటి కష్టాలు–అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

తాగునీటి కోసం మహిళల పోరాటం – సోమవారం వరకు గడువు



**గుడిబండ, జనవరి 2 (ప్రజా జ్యోతి) :** గుడిబండ: మండల పరిధిలోని రాళ్లపల్లి పంచాయతీలో గత ఆరు నెలలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యపై శుక్రవారం మహిళలు పెద్ద ఎత్తున సచివాలయం ఎదుట ధర్నా చేపట్టారు. గ్రామానికి చెందిన త్రాగునీటి బోర్లలో నీరు ఉన్నప్పటికీ, పైపులు పూర్తిగా దించకపోవడం, డీపీల మంజూరు లేకపోవడం వల్ల తాగునీటి సమస్య తీవ్రంగా తలెత్తిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ డీపీల లేమితో, ప్రైవేటు రైతుల డీపీల నుంచి విద్యుత్ కనెక్షన్లు తీసుకొని నీరు తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని మహిళలు వాపోయారు. సర్పంచ్, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సమస్య పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో, గ్రామపంచాయతీ సెక్రటరీ పరిపూరా?చారి స్పందించి, సోమవారం లోపు తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు ధర్నా విరమించారు. అయితే, సోమవారం లోపు సమస్య పరిష్కారం కాకపోతే, మంగళవారం నుంచి సచివాలయానికి తాళం వేసి నిరవధిక నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో శాంతమ్మ, వినోదమ్మ, నీలావతి, రత్నమ్మ, రంగమ్మ, లక్కమ్మ, తిప్పక్క, గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి వైభవంగా శుక్రవారం పూజ .

కూరపాటి జయక ృష కిషోర్ సతీమణి శశికళ కుటుంబ సభ్యులు...



**చాగలమర్రి , డిసెంబర్ 02( ప్రజా జ్యోతి న్యూస్ ) :** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో వైభవంగా శుక్రవారం సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి పుల్లేటికుర్తి రాధాక ృష? ఆధ్వర్యములో అమ్మవారికి ప్రత్యేక హారతులు ఇచ్చారు. ఉభయదారులు కూరపాటి కమలమ్మ కుమారుడు జయక ృష? కిషోర్ సతీమణి శశికళ కుమారులు జయదేవేశ్ , సాయి రూపేష్ కుటుంబసభ్యులు అమ్మవారి రథాన్ని లాగారు. పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకధార లక్ష్మణబాబు , ప్రధాన కార్యదర్శి కూరపాటి రామక ృష? వరప్రసాద్ , కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,